


వాకాడు: ఆదివారం తూపిలిపాళెం తీరంలో భక్తజనం.. (అంతరచిత్రం) వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

మరిన్ని చిత్రాలు 16

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం 28 ఆగస్టు 2017 పేజీలు 16

ఎన్ని మలుపులో కోణాలో

- బెట్టింగ్ కేసులో రెండోసారి ముగిసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి విచారణ
- భారీ బందోబస్తు ఏర్పాటు
- చివరికి అంతా ప్రశాంతం
- ఎమ్మెల్యే అనీల్ ఎంక్వయిరీ వాయిదా
- బుకీలను కస్టడీకి తీసుకునే యత్నాల్లో పోలీసులు

“ఇద్దరు వైకాపా ఎమ్మెల్యేలను విచారణ కోసం పోలీసులు నోటీసులు జారీ చేయటంతో ఒక్కసారిగా బెట్టింగ్ కేసుపై జిల్లా ప్రజలందరి దృష్టి పడింది. నిన్నటి వరకు బెట్టింగ్ కేసులో ఆర్థిక లావాదేవీలకే పరిమితమైన విచారణ.. ఇద్దరు వైకాపా ఎమ్మెల్యేల విచారణతో రాజకీయ రంగు పులుముకుంది. అసాంతం ఆసక్తికరమైన మలుపులు తిరుగుతోంది. ఇంకా ఎన్ని కొత్త కోణాలు వెలుగులోకి వస్తాయనే దానిపై పోలీసు సిబ్బందికే అంతుపట్టని విధంగా మారింది.”

ఈనాడు-నెల్లూరు

బెట్టింగ్ కేసు విచారణలో భాగంగా రెండో విడత విచారణను పోలీసులు ఆదివారం నిర్వహించారు. నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకున్నారు. అంతకు ముందు కొద్ది సేపు పార్టీ కార్యాలయం దగ్గర ఉన్నారు. జిల్లా నుంచి ఆయన అభిమానులు కొద్ది మంది పార్టీ కార్యాలయానికి రావటంతో ఏదో జరగబోతోందన్న ఆందోళన ప్రతి ఒక్కరిలో నెలకొంది. పోలీసులు కూడా విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఒకింత ఉత్కంఠ పరిస్థితి ఏర్పడింది.

- జిల్లా పోలీసు కార్యాలానికి వెళ్లే సమయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డిలో కూడా ఒకింత ఆందోళన చోటు చేసుకుంది. అక్కడి నుంచి నేరుగా అదనపు ఎస్పీ శరత్‌బాబు ఉన్న గదికి చేరుకున్నారు. అదే గదిలో నగర డీఎస్పీ బాలసుందరరావు, గ్రామీణ డీఎస్పీ రాఘవరెడ్డి, నాలుగో పట్టణ సీఐ సుధాకరరెడ్డి, మరో సీఐ అక్కడ ఉన్నారు. గతంలో అడిగిన ప్రశ్నలనే అటూఇటుగా పోలీసులు సంధించారు. దీనికి ఎప్పటిలా ఎమ్మెల్యే తన ప్రమేయం లేదన్నట్లే సమాధానాలు చెప్పారు. మొత్తం వివరాలను సీఐలు తెల్లకాగితాలపై నమోదు చేసి.. చివర్లో వాంగ్మూలంగా తీసుకున్నారు. కాగితాలపై సంతకాలు చేయించుకున్నారు. మొత్తం విచారణ తీరును వీడియో రికార్డింగ్ చేయించారు.
- ఒకే ఒక్క కొత్త ప్రశ్నను విచారణ పోలీసు అధికారి అడిగారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి పేరిట బెంగళూరులో బ్యాంకు ఖాతా ఉన్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఎమ్మెల్యే సమాధానం చెబుతూ తన పేరిట ఖాతా లేదన్నారు. రూ.4 లక్షలు నిల్వ ఉన్నట్లు పోలీసులు చెప్పటంతో ఎక్కడ సంతకం చేయాలన్నా చేస్తా అంటూ శ్రీధర్‌రెడ్డి సమాధానం చెప్పారు. అంతటితో విచారణ ముగిసిందని పోలీసులు చెప్పటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఎమ్మెల్యే విచారణ ముగించుకుని వచ్చినట్లు సమాచారం అందుకున్న అనుచరులు పార్టీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా జిల్లా పోలీసు కార్యాలయానికి రావటానికి ప్రయత్నించారు. వారిని కొద్ది దూరంలో నిలిపేశారు.
- విచారణ ముగించుకుని వచ్చిన ఎమ్మెల్యే కోటంరెడ్డి విలేకరుల దగ్గరకు వచ్చి.. పోలీసు విచారణ కొనసాగిన తీరు గురించి తొలుత వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు సూచనల మేరకే పోలీసులు విచారణ పేరుతో వేధిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి ఇంకా ఏమైనా కేసులు పెట్టినా భయపడేది ... మిగతా 7లో



విచారణ కోసం ఎస్పీ కార్యాలయనికి వస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి

నిమజ్జనంలో అపశ్రుతి

విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

తడ, వాకాడు - న్యూస్‌టుడే

జిల్లాలో వేర్వేరు చోట్ల నిమజ్జనోత్సవాల్లో చోటు చేసుకున్న విద్యుదాఘాతంతో ముగ్గురు మృతిచెందారు. తడ మండలం అండగుండాల గ్రామంలో ఆదివారం సాయంత్రం నిమజ్జనోత్సవంలో కిందికి జారిన విద్యుత్తు తీగ యమపాశమై ఇద్దరు యువ ఇంజినీర్లను పొట్టనపెట్టుకుంది. మార్గ మధ్యంలో చోటు చేసుకున్న విద్యుదాఘాతంతో పిచ్చిక యువకృష్ణ (21), పిచ్చిక శ్రీనివాసులు (23) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గుత్తి వినోద్, పిచ్చిక జయకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం చెన్నై తరలించారు. చేనేత కార్మికుల పిల్లలందరూ ఎంతో ఉత్సాహంతో వినాయకుడి విగ్రహం ఏర్పాటుచేశారు. సాయంత్రం నిమజ్జనోత్సవానికి బయల్దేరారు. అంతకుముందు ఉట్టి ఉత్సవంలో పాల్గొనడంతో అందరూ తడి బట్టలతో ఉన్నారు. ఈ క్రమంలో విగ్రహాన్ని చెరువులో నిమజ్జనం చేసేందుకు ట్రాక్టరులో ఊరేగింపుగా బయల్దేరారు. రాత్రి 7 గంటలవుతోంది. పాఠశాల సమీపంలోని బావి వద్దకొచ్చేసరికి విద్యుత్తు తీగ గణపతి విగ్రహం మెడకు తగులుకుంది. డిష్ వైర్ అనుకుని యువకుల్లో ఒకరు చేత్తో తీగను పట్టుకున్నారు. వెంటనే ట్రాక్టరులో ఉన్న యువకులు విద్యుదాఘాతానికి గురయ్యారు. ఒక్కసారిగా మంటలు వచ్చాయి. సంఘటన నుంచి తేరుకునే లోపు యువకృష్ణ, శ్రీనివాసులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రాణాలున్నాయన్న ఆతృతతో గ్రామస్థులు నలుగురు యువకులను హుటాహుటీన సూళ్లూరుపేటకు తరలించారు. అక్కడ యువకృష్ణ, శ్రీనివాసులు మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. జయకృష్ణ, వినోద్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

- వాకాడు మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని సిద్ధిగుంటపాళెం ఎస్సీకాలనీకి చెందిన పేర్నాటి వెంకయ్య (17) అనే యువ కూలీ శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ... మిగతా 7లో





యువకృష్ణ, శ్రీనివాసులు (పాతచిత్రాలు)

‘కన్న’ కలలు.. కల్లలు! -7



నెల్లూరు: ఆనందోత్సాహాల మధ్య ఆదివారం ఓనం సంబరాలను జరుపుకొన్నారు. ఆట, పాటలు, సంప్రదాయ నృత్యాలతో సందడిగా సాగాయి.

6

చెరువంత నిర్లక్ష్యం!

వర్షపు నీటిని చెరువుల్లో నిల్వచేసి భూగర్భ జలమట్టం అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నీరు-చెట్టు, నాబార్డు, ఎస్సీ ఉప ప్రణాళిక వంటి పథకాల కింద రెండేళ్ల కాలంలో పూడిక తీయడం, తూములు, అలుగులు నిర్మించడం, చెక్‌వాల్స్ నిర్మాణం వంటి పనులను చేపట్టింది. ఈ ఏడాది రెండో విడతగా నీరు-చెట్టు పథకం కింద మంజూరు చేసిన పనులన్నీ గతంలో జరిగిన అవినీతి, అక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కువగా తూములు, చెక్‌డ్యామ్‌లు, అలుగుల మరమ్మతులు వంటి నిర్మాణాత్మకమైన పనులనే చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. పలు చోట్ల రాజకీయ పరపతి కలిగిన నేతలు నామినేషన్ విధానంలో చేపట్టడంతో విమర్శలు, వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. పనులకు సంబంధించిన సాంకేతిక అనుమతులు, వర్కు ఆర్డర్లు ఇవ్వడంలో జాప్యం జరగడం వలన పనులు నత్తనడకన జరుగుతున్నాయి.

- నాయుడుపేట, న్యూస్‌టుడే

సంవత్సరం	చేయాల్సిన నీరుచెట్టు పనులు	చేసినవి	అసంపూర్తిగా మిగిలినవి	నిధుల కేటాయింపు (రూ.కోట్లు)
2016-17	3,160	2,560	600	33.36
2017-18	2,810	521	2289	30.91

జిల్లాలో చిన్న చెరువులు	మధ్య తరహా	ఆయకట్టు
1,357	453	3.03 లక్షల ఎకరాలు



మట్టి కోసం మేనకూరు చెరువు కట్టకు తీసిన గండి

పనులు చూస్తే అచ్చెరువే 2

పనులు చూస్తే అచ్చెరువే



అసంపూర్తిగా భీమవరం చెరువు కాలువ లాకుల నిర్మాణం

చెరువుల పనులు ఎక్కడికక్కడ అసంపూర్తిగా ఉన్నాయి.త్వరలో వర్షాల సీజన్ రానుంది.ఇప్పటికైనా అధికారులు చెరువుల అసంపూర్తి పనులను పూర్తి చేస్తే వర్షపు నీరు నిలిచి ఆయకట్టు రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. అల్పపీడనాల ప్రభావం అధికమైతే భారీ వర్షాలు కురిసి చెరువులకు ఒకేసారి నీరు చేరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కట్టలు, ఆలుగులు పటిష్టంగా ఉంటేనే నీరు నిలిచే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న చెరువు కట్టల మరమ్మతులు, తూములు, ఆలుగులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణ పనుల్లో కదలిక లేక ఎక్కడికక్కడ అసంపూర్తిగా ఉండటంతో రైతులను అందోళనకు గురిచేస్తోంది.జిల్లాలో మరమ్మతుల తీరు తెన్నులపై 'న్యూస్‌టుడే' కథనం.

- ◆ సకాలంలో పూర్తికాని చెరువుల మరమ్మతులు
- ◆ చినుకు రాలితే నీరు నిల్వ ఉండే చోటేది
- ◆ ఇప్పటికైనా మేల్కొంటే ఫలితం
- ◆ ఆయకట్టు రైతులకు ఊరట

నాయుడుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో ఆగస్టు సాధారణ వర్షపాతం 102.1 మి.మీ, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో జిల్లాలో సాధారణ వర్షపాతం 331.3 మి.మీగా ఉంది. చెరువులకు భారీగా నీరు చేరే అవకాశం ఉంది. ఈ ఏడాది నీరు-చెట్టు పథకం కింద రెండో విడతగా 2,810 పనుల్లో కేవలం ఇప్పటి వరకు 521 మాత్రమే పూర్తి చేశారు.

● ఇటీవల గూడూరు జలవనరుల శాఖ ఈఈ పరిధిలో పనులకు సంబంధించిన అగ్రిమెంట్లు చేయడంలో ఒక అధికారి చేతివాటం ప్రదర్శించడం, వివాదాస్పదం కావడం జరిగింది.

● చేసే పనులకు కొందరు ఇంజినీరింగ్ అధికారులు భారీ పర్సంటేజీలు అడగడం ,సాంకేతిక అనుమతులు, వర్కు అర్డర్లు ఇవ్వక పోవడం వంటి సమస్యలతో పనుల్లో పురోగతి కనిపించడం లేదు.

● గుత్తేదారులు ఎక్కడికక్కడ తూములు ,అలుగుల నిర్మాణం కోసం గతంలో ఉన్న నిర్మాణాలు, కట్టడాలను తొలగించి కొత్తవి నిర్మించకుండా అసంపూర్తిగా వదిలేయడంతో చెరువుల్లోకి నీరు వచ్చినా నిలిచే పరిస్థితి కనడపడం లేదు.

● గూడూరు, సూళ్లూరుపేట ,సర్వేపల్లి నియోజక వర్గాల్లో ఇలాంటి పరిస్థితి అధికంగా ఉండటంతో స్థానిక రైతులు అందోళన చెందుతున్నారు.

● వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు లేకుండా అసంపూర్తిగా ఉన్న చెరువు పనులన్నీ త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.



అసంపూర్తిగా ఉన్న పున్నేపల్లి చెరువు కట్ట పనులు

వేసవి పనులు వర్షాకాలంలో ప్రారంభం

● చెరువుల మరమ్మతులు జలవనరుల శాఖ నిబంధనల ప్రకారం రైతులకు ఇబ్బందులు లేకుండా వేసవిలో చేయాల్సి ఉంటుంది.

● ఏప్రిల్‌లో మొదలు పెట్టి జూన్ నాటికి పూర్తి చేయడం ద్వారా నైరుతీ రుతుపవనాలతో జులై నుంచి చెరువుల్లో నీరు నిలిచే అవకాశం ఉంటుంది.

● రెండేళ్లుగా నీరు-చెట్టు, ఇతర పథకాల కింద చెరువులు, కాలువల మరమ్మతులన్నీ ఇందుకు భిన్నంగా జరుగుతున్నాయి.

● నేతల సిఫార్సులతో ఆలస్యంగా ఇంజినీరింగ్ అధికారులు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపడం, నిధులు మంజూరు చేసేసరికి ఆలస్యం కావడంతో తరువాత వర్షాకాలం ప్రారంభ దశలో హడావుడిగా ,నాణ్యత లేకుండా కట్టల మరమ్మతులు, తూముల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నారు.

● వర్షాలు రాగానే అసంపూర్తిగా ఉన్న కట్టలు వరదకు కొట్టుకుపోవడం జరుగుతోంది.

● చెరువులకు సరిపడా నీరు చేరక పోవడం వంటి సమస్యలను రైతులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

● చివరికి చేసిన పనులు వరద ప్రవాహానికి దెబ్బ తిన్నట్లుగా నివేదికలు ఇవ్వడం ,మళ్లీ ఇదే పనులకు మరుసటి ఏడాదికి ప్రతిపాదనలు పంపడం వంటి అక్రమాలు జలవనరుల శాఖలో కొంత కాలంగా చోటు చేసుకొంటున్నాయి.

● సరైన ప్రణాళిక లేకుండా చెరువులకు మరమ్మతులు చేయడం వలన సాగు నీటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

త్వరలో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తాం

– ప్రసాద్‌రావు ,పర్యవేక్షక ఇంజినీరు, నెల్లూరు

నీరు-చెట్టు పథకం కింద జిల్లాలో చెరువులకు సంబంధించి జరుగుతున్న తూములు, అలుగులు చెక్ డ్యామ్‌ల పనులను త్వరలో పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఇప్పటికే కొన్ని పనులు పూర్తి చేశాం. గుత్తేదారులు రెండో విడత నీరు -చెట్టు పనులను పూర్తి చేయడానికి మార్చి వరకు గడువు ఉన్నప్పటికీ రైతులకు ఇబ్బందుల్లేకుండా పూర్తి చేయించడం జరుగుతుంది.

➼ చిట్టమూరు మండలం అద్దెపూడి, బీజేకేపాళెం, ఎల్లూరు, మల్లాం చెరువుకట్టలు, తూముల పనులన్నీ అసంపూర్తిగా చేసి వదిలేశారు. వర్షాలు కురిస్తే చెరువుల్లోకి భారీగా నీరు చేరితే కట్టలకు గండ్లు పడే ప్రమాదం ఉంది. ఇదే తరహాలో మండలంలో నీరు-చెట్టు పథకం కింద చేపట్టిన 30 వరకు చెరువుల పనులు అసంపూర్తిగా ఉండటంతో రైతులు అందోళన చెందుతున్నారు.

➼ నాయుడుపేట మండలంలో స్వర్ణముఖి పొర్లు కట్టలు , ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ఈ పనులకు ఉపయోగించిన వాహనాలు రాకపోకలు సాగించేందుకు మేనకూరు, తిమ్మాజీకండ్రిగ , తుమ్మూరు చెరువు కట్టలకు గండ్లు కొట్టి తిరిగి పూడ్చకుండా వదిలేశారు. ఇక్కడ కూడా చెరువులకు నీరు చేరితే స్థానికులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

➼ పాలచ్చూరు ఛానల్ నుంచి భీమవరం చెరువుకు వెళ్లే కాలువ మరమ్మతులు, లాకుల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వర్షాలు కురిస్తే ఈ కాలువ ద్వారా చెరువులకు నీరు చేరే పరిస్థితి కనిపించడం లేదు.

➼ పెళ్లకూరు మండలంలో శ్రీకాళహస్తి జలవనరుల శాఖ పరిధిలో ఉన్న 24 చెరువులకు సంబంధించి తూములు, అలుగుల నిర్మాణం, కట్టల మరమ్మతు పనులను చేస్తున్నారు. ఇక్కడ ఇంజినీరింగ్ అధికారులు పక్క జిల్లా పరిధికి చెందిన వారు కావడంతో అవగాహన లేక గతంలో ఉన్న పాత కట్టడాలను ఎక్కడికక్కడ పగులకొట్టి పనులు ప్రారంభించారు. పూర్తి స్థాయిలో నిర్మించక పోవడంతో వర్షాలు కురిసినా చెరువులకు నీరు చేరే పరిస్థితి కనిపించడం లేదు.

➼ కావలి మండలం రుద్రకోట గ్రామం పరిధిలో ఉన్న లింగారెడ్డిగుంట చెరువు పునరుద్ధరణ, మరమ్మతులు, తూముల నిర్మాణానికి ప్రభుత్వం నాబార్డు పథకం కింద రూ.74.35 లక్షలు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి సగం పనులు పూర్తిచేసినప్పటికీ మిగతా పనుల్లో జాప్యం జరుగుతుంది. వర్షాలు ప్రారంభం కావడంతో ఆయకట్టు రైతులు అందోళన చెందుతున్నారు. చింతలచెరువు పనులను రూ.65.30 లక్షలతో చేపట్టేందుకు అంచనాల ఆమోదంలో జాప్యం జరుగుతుంది.

➼ వింజమూరు మండలం మల్లపువాగు, చెరువు మరమ్మతులు, వాగుకు అడ్డంగా వంతెన నిర్మాణానికి నాబార్డు పథకం కింద రూ.80.99 లక్షలు మంజూరు చేయగా కొద్ది రోజుల కిందటనే పనులను గుత్తేదారు ప్రారంభించారు. అప్రోచ్‌రోడ్డు కూడా లేకుండా, వర్షాకాలం ప్రారంభ దశలో పనులు మొదలు పెట్టడం స్థానికులకు ఇబ్బంది కరంగా మారింది.

యువకుడి ఆత్మహత్య



శ్రీనివాసులు (పాత చిత్రం)

వింజమూరు, న్యూస్‌టుడే : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వింజమూరుకు చెందిన గునుపూడి శ్రీనివాసులు (32) అనే యువకుడు శనివారం రాత్రి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న జరిగింది. ప్రైవేటు చీటీల వాయిదాల డబ్బులు దండుతూ ఉండేవాడు. డబ్బులు ఇచ్చిన వారు ఇటీవల ఒత్తిడి తేవడంతో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. శ్రీనివాసులును గుర్తించిన కుటుంబసభ్యులు వెంటనే స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఆత్మకూరుకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. శ్రీనివాసులుకు భార్య, రెండేళ్ల కుమారుడు, మూడు రోజుల కుమార్తె, తల్లి ఉన్నారు. ఈ విషయమై వింజమూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ షేక్ జిలానీబాషాను 'న్యూస్‌టుడే' అడుగగా జరిగిన సంఘటన తన దృష్టి వచ్చిందన్నారు. ఫిర్యాదులేని కారణంగా కేసు నమోదు కాలేదన్నారు.

పెళ్లిపత్రికలు ఇచ్చి వస్తూ పరలోకానికి..



కొండేటి బాలయ్య (దాచినచిత్రం)

కాదలూరు(తడ), న్యూస్‌టుడే: రెండు రోజుల్లో ఆ ఇంట్లో పెళ్లి బాజాలు మోగాల్సి ఉంది. బంధువులు, స్నేహితుల రాకతో పెళ్లిసందడి నెలకొంది. ఇంతలోనే రహదారి ప్రమాదంలో వరుడు కన్నుమూశాడు. స్నేహితులకు పెళ్లి పత్రికలు ఇచ్చి వస్తానమ్మ అని వెళ్లిన బిడ్డ శవమై తిరిగి రావడంతో కన్నవాళ్లు పడ్డ ఆవేదన మాటల్లో వర్ణించలేనిది. ఈ విషాద సంఘటన మండలంలోని కాదలూరు వంతెన వద్ద జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఒంటి గంట ప్రాంతంలో జరిగింది. ఆగిఉన్న లారీని ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో చిత్తూరు జిల్లా వరదయ్యపాళెం మండలం కారిపాకం గ్రామానికి చెందిన కొండేటి బాలయ్య (24) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బాలయ్య తడ మండలంలోని కొండూరు జెర్సీ పాలడైరీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. స్నేహితులకు పెళ్లిపత్రికలు ఇచ్చి తిరిగి ఇంటికి బయల్దేరాడు. మార్గమధ్యలో కాదలూరు వద్ద జాతీయ రహదారిపై మరమ్మతులకు గురైన లారీని రహదారిపైనే రెండు రోజులుగా నిలిపేశారు. జాతీయ రహదారి నిర్వహణ సంస్థ సిబ్బంది వాహనం వద్ద ఎలాంటి సూచనలు పెట్టకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని బాలయ్య కుటుంబ సభ్యులు వాపోయారు. మృతుడికి తల్లితండ్రులతోపాటు ఒక తమ్ముడు ఉన్నాడు. తండ్రికి కాళ్లు చచ్చుబడిపోవడంతో ఆ ఇంటికి పెద్దదిక్కుగా ఉన్నాడు. ఈ క్రమంలో బాలయ్యను లారీ రూపంలో మృత్యువు కబళించడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది.

చెరువులో పడి యువకుడి మృతి



సాయి (పాతచిత్రం)

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లపాలెంలో తనకూరు సాయి (17) అనే యువకుడు ఆదివారం ఉదయం సమీపంలోని చెరువులో పడి మృతిచెందాడు. ఇతను నెల్లూరు శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. వినాయక చవితి సందర్భంగా ఇంటికి చేరుకుని ఆదివారం స్నేహితులతో కలిసి చెరువు ప్రాంతంలో బహిర్భూమికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు జారి గుంతలో పడ్డాడు. స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. అతడిని బయటకు తీసి సూళ్లూరుపేటకు తరలించారు. అప్పటికే సాయి మృతి చెందాడని వైద్యులు నిర్ధరించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయమై స్థానిక పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర	రూ.	2780
సవర ధర	రూ.	22,240
వెండి కిలో	రూ.	42,000
వెండి గ్రాము	రూ.	42.00

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు

సన్నవి	రూ॥	2,000
పెద్దవి	రూ॥	4,000

పొదలకూరు

సన్నవి	రూ॥	1,000
పెద్దవి	రూ॥	2,000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	83
రిటైల్	98
లేయర్	82
బ్రాయిలర్స్	137
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	162
లేయర్ మాంసం	140

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్	97
లేయర్	82
బ్రాయిలర్స్	160
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	188
లేయర్ మాంసం	140

ఐక్యతకు వేదికలు

ఆలయాల నిర్మాణంలో విభేదాలకు తెర ◆ గ్రామాల్లో సామరస్య వాతావరణం



ఆధ్యాత్మిక భావంతో నిర్మితమవుతున్న ఆలయాలు వర్గ విభేదాలకూ తెర దించుతున్నాయి. భక్తి భావంతో దేవాలయాల నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్న ప్రాంతాల్లో తదనుగుణంగా దైవం కోసం వేర్వేరు వర్గాల వారు సైతం చేయి చేయి కలిపి కృషి చేస్తున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. పలుచోట్ల నూతనంగా నిర్మించిన ఆలయాలు గ్రామాల్లో ఐక్యతకు చిహ్నంగా ఉన్నాయి. డక్కిలి మండలంలో ఈ ఏడాది పలు ఆలయాలు దాతల సహకారంతో రూపుదిద్దుకున్నాయి. ఆ గ్రామాలను పరిశీలిస్తే.. ఆలయాల నిర్మాణ దశ నుంచి ప్రారంభోత్సవం వరకు వర్గాలు ఎన్ని ఉన్నా రాజీ పడి కార్యక్రమాలు పూర్తి చేయడం కనిపించింది.

న్యూస్‌టుడే, డక్కిలి-బాలాయపల్లి

వెంకటగిరి- రాపూరు మార్గం మధ్యలో జాతీయ రహదారికి ఆనుకుని పలుగోడులో గ్రామస్థులు లక్ష్మి చెన్నకేశవ శ్రీనివాస ఆలయం నిర్మించారు. మొదట పూరి గుడిసెలో ఉన్న ఈ ఆలయానికి రైతులు ఎకరాకు కొంత చందాను వేసుకొని మరికొందరు దాతలు విరివిగా ఇచ్చిన విరాళాలతో భారీగా ఖర్చు చేసి నూతన ఆలయం నిర్మించారు. నిర్మాణంలో రెండు, మూడు సంవత్సరాలు గడిచినా నెలన్నర క్రితం కుంభాభిషేక పూజలతో విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. రాజకీయంగా ఈ గ్రామం మండల స్థాయిలోనే కీలకమని చెప్పవచ్చు. మాజీ ఎమ్మెల్యే దివంగత పాదిలేటి వెంకటస్వామి స్వగ్రామం ఇది. ప్రస్తుత సర్పంచి వర్గీయులు ఆలయ నిర్మాణంలో ఎక్కువ పాత్ర వహించినా గ్రామంలోని రైతులంతా చందాలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఇటీవల నిర్వహించిన కుంభాభిషేక పూజలకు రెండు వర్గాల వారు ఆలయ ప్రాంగణంలో ఆసీనులవడం కనిపించింది.



అలిమిలి తిప్పపైనున్న లక్ష్మీనృసింహుడు

అలిమిలి తిప్పపైకి అన్ని పార్టీలు

బాలాయపల్లి మండలం అలిమిలి సమీపంలో కనుమరాయితిప్పపై లక్ష్మి నరసింహస్వామి పురాతన ఆలయం ఉంది. గణపతి దేవ చక్రవర్తి కాలం నుంచి ఉన్న ఈ ఆలయ జీర్ణోద్ధరణకు అలిమిలిలోని అన్ని పార్టీల వారు ఏకమై ప్రయత్నాలు చేస్తుండడం విశేషం. ప్రధాన పార్టీలు రెండింటికి సమ బలం ఉన్న ఈ గ్రామంలో ఈ దేవాలయం మాటకొస్తే రెండు ఏకమవుతున్నాయి. ఇటీవల అప్పటి తితిదే ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తిని తిప్పపైకి తీసుకొచ్చి ఆలయ పునర్నిర్మాణానికి రూ. కోటిన్నర వరకు నిధుల కేటాయింపు సాధించారు. ఇలా ఆలయాలు ఆయా గ్రామాల్లోని వారిని కొంతమేరకైనా ఏకతాటికి తీసుకొస్తున్నాయనడంలో సందేహం లేదనే పేర్కొనవచ్చు.



వెంబులూరు పెదకోనలో నిర్మితమైన లక్ష్మి నరసింహస్వామి ఆలయం

సహకరించారు. కుంభాభిషేక పూజలు కూడా అందరు కలిసి చేసుకోవడం జరిగింది. ఆలయాలు గ్రామాల్లో అందరిని కలుపుతాయి.

ప్రతి ఇంటి నుంచి చందాలు

– ఆదిరెడ్డి ఈశ్వరరెడ్డి, పలుగోడు



మా గ్రామంలో లక్ష్మి చెన్నకేశవ శ్రీనివాస ఆలయాన్ని నిర్మించుకున్నాం. కొందరం ఎక్కువ విరాళాలు వేసుకున్నాం. అయితే ఎకరం చందాలు మాత్రం గ్రామస్థులు అందరూ ఇచ్చి

దైవంపై నమ్మకం

– పోలంరెడ్డి వెంకటరెడ్డి, మండలాధ్యక్షులు



మా స్వగ్రామం అయిన మాటుమడుగు గిరిజన కాలనీలో రామ మందిరం నిర్మించాం. రూ. ఏడెనిమిది లక్షల వరకు వెచ్చించి ఆలయం నిర్మించుకున్నాం. కాలనీ వాసుల చిరకాల కోరికను తీర్చడంలో మా కుటుంబం పాత్ర కీలకమైనా కాలనీలో వారంతా ఆద్యంతం ఐక్యంగా సహకరించారు. ఏప్రిల్‌లో నిర్వహించిన కుంభాభిషేక పూజలకు ఇంటింటా చందాలు వేసుకుని అందరూ ఒక్కటై వేడుకలు నిర్వహించారు. ఆలయ నిర్మాణం వల్ల కాలనీ మొత్తం ఐక్యంగా మెలగడం అందరిలోనూ తృప్తినిచ్చింది. ఇటీవల గ్రామానికి వచ్చిన కమలానంద భారతి స్వామీజీ కూడా గిరిజన కాలనీలో ఆకర్షణీయమైన ఆలయాన్ని నిర్మించారని అభినందించారు.

విభేదాలు దూరం చేసిన వెంబులూరు వద్ద లక్ష్మీనరసింహుడు

వెంబులూరుకు సమీపంలో పెదకోన వద్ద యోగ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని సమీపంలోని దేవులపల్లి వడ్డిపల్లి సర్పంచి కుటుంబీకులు భారీగా సొంత నిధులు వెచ్చించి సుందరమైన ఆలయం నిర్మించారు. మే నెలలో ప్రారంభమైన ఈ ఆలయ కుంభాభిషేక మహోత్సవాలకు పరిసర గ్రామాల నుంచి విరివిగా భక్తులు వచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. విశేషమేమిటంటే.. ఈ ఆలయ కార్యక్రమాల్లోనూ ఈ గ్రామాల వారిలో రాజకీయ విభేదాలు బయటపడలేదు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతోపాటు అన్ని పార్టీల వారు ఈ ఆలయం వద్దకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నవారే. లక్ష్మి నరసింహస్వామి పుణ్యమాని పరిసర గ్రామాల వారు అందరు కలిసి ఉండే పరిస్థితి నెలకొందనడం నిస్సందేహం.

రేపు పీఎస్‌ఎల్‌వీ- సీ39 రాకెట్ సన్నద్ధత సమావేశం



రెండో ప్రయోగ వేదిక వద్ద పీఎస్‌ఎల్‌వీ- సీ39 వాహకనౌక

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఈనెల 31న నింగిలోకి పీఎస్‌ఎల్‌వీ-సీ39 వాహకనౌకను అంతరిక్షంలోకి పంపేందుకు ఇస్రో చురుగ్గా సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా వాహన అనుసంధాన భవనంలో (వ్యాబ్) పూర్తయిన పీఎస్‌ఎల్‌వీ రాకెట్‌ను ఆదివారం రెండో ప్రయోగ వేదిక వద్దకు తీసుకొచ్చారు. ఉదయం 6.30 గంటల సమయంలో షార్ సంచాలకుడు కున్హికృష్ణన్‌తోపాటు శాస్త్రవేత్తలు కలిసి వ్యాబ్ వద్ద జెండా ఊపిన తర్వాత రాకెట్‌ను అక్కడి నుంచి రెండో ప్రయోగ వేదికకు బయలు దేరింది. ట్రాక్‌పై నెమ్మదిగా రెండు గంటల సమయంలో అంటే 8.30 గంటలకు ప్రయోగ వేదికకు చేరింది. ఇక్కడ రాకెట్‌కు వివిధ రకాల పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే రాకెట్ సన్నద్ధత సమావేశం (ఎంఆర్ఆర్), లాంచ్ ఆథరైజేషన్ బోర్డు (ల్యాబ్) సమావేశం మంగళవారం జరగనున్నాయి. ఇందులో అధికారికంగా రాకెట్ ప్రయోగానికి అనుమతి ఇస్తారు. ప్రయోగానికి 29 గంటల ముందు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. ఇది నిరంతరాయంగా 29 గంటలపాటు కొనసాగిన పిదప పీఎస్‌ఎల్‌వీ-సీ39 వాహకనౌక ఈనెల 31న సాయంత్రం 6.59 గంటలకు నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇది 1400 కిలోల ఐఆర్ఎన్ఎస్ఎస్-1 హెచ్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది.

సోమశిలకు కొనసాగుతున్న వరద ప్రవాహం

సోమశిల, న్యూస్‌టుడే: రాయలసీమ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పెన్నానదికి వరద నీరు వస్తోంది. పెన్నానది ఎగువ నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటలకు 23వేల క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా, సాయంత్రం ఆరు గంటలకు వరద స్థాయి తగ్గుముఖం పట్టి ఎనిమిది వేల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి వరకు వరద నిలకడగా ఉంది. కడప జిల్లా చెన్నూరు వద్ద శనివారం రాత్రి 17వేల క్యూసెక్కులుగా ఉన్న వరద ఆదివారం సాయంత్రానికి ఏడు వేల క్యూసెక్కులకు పడిపోయింది. కర్నూలు జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ప్రస్తుతం రాజోలిబండ పెన్నానది వద్ద ఆరు వేల క్యూసెక్కుల వరద నీరు వస్తోందని సోమశిల అధికారులు చెప్పారు. దాంతో జలాశయానికి వరద ప్రవాహం కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. జలాశయంలో 9.5 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నాలుగు రోజుల కిందట జలాశయం నీటిమట్టం ఆరు టీఎంసీలు ఉంది. పెన్నానది వరద నీటితో సోమవారం నాటికి నాలుగు టీఎంసీల నీరు చేసి జలాశయం నీటి నిల్వ పది టీఎంసీలకు చేరే అవకాశాలు ఉన్నాయి.

విధులకు గైర్హాజరైతే చర్యలు

వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ అరుణకుమారి

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : వైద్య సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహించి.. గైర్హాజరైతే చర్యలు తప్పవని వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ అరుణకుమారి హెచ్చరించారు. నగరంలోని పట్టణ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక కిసాన్‌నగర్, పడారుపల్లి, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలను డైరెక్టర్ పరిశీలిచారు. ఆయా కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రత్యేక దృష్టి వహిస్తున్న ఈ కేంద్రాల్లో వైద్య సేవలను సక్రమంగా అందించాలన్నారు. ఓపీని బాగా పెంచాలని సూచించారు. టెలీ కన్సల్టెన్సీపై దృష్టి సారించాలన్నారు. ఏఎన్ఎం, ల్యాబ్‌టెక్నీషియన్, ఎంఆర్ వ్యాక్సినేషన్, మందులు కొరత తదితర అంశాలపై మాట్లాడారు. డెంగీ జ్వరాలపై అశ్రద్ధ వహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వరసుందరం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోగుల నుంచి వివరాలు సేకరిస్తున్న డైరెక్టర్ అరుణకుమారి

కావలి



బిట్రగుంట : నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథుడు

కొత్తసత్రం సముద్రతీరానికి వచ్చిన భక్తులు



గణేశాయ నమః

కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో వినాయకచవితి మూడో రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారిని నిమజ్జనానికి తరలించేందుకు భారీఎత్తున పూజలు చేశారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంతో నిర్వహించారు. అనంతరం స్వామివారి వద్ద ఉంచిన లడ్డూలను వేలం వేశారు. దక్కించుకున్నవారు స్వామివారి ప్రసాదాన్ని పంచిపెట్టారు. స్వామివారిని ట్రాక్టర్లపై పురవీధుల్లో ఊరేగించగా ఇళ్ల ముందుకొచ్చిన గణనాథుడికి భక్తులు పూజలు చేశారు. కుటుంబసమేతంగా నిమజ్జనానికి తరలారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. తుమ్మలపెంట, కొత్తసత్రం వైపు అన్ని వాహనాలను పంపించకుండా పెదపట్టపుపాలెం వైపు మరలించారు.

బిట్రగుంట : బోగోలు మండలంలో గణేశ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరిగింది. మండలంలోని గ్రామాల్లో మూడు రోజుల పాటు పూజలందుకున్న నిలువెత్తు విగ్రహాలకు శాస్త్రోక్తంగా నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఆదివారం ఉదయం వాహనాలపై కొలువుదీరిన విఘ్నేశ్వరుని విగ్రహాలను గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఇంటింటా విఘ్నేశ్వరుని దర్శించుకొని కోరిన కోర్కెలు తీర్చమని వేడుకున్నారు. తాటిచెట్లపాళెంలోని సముద్రంలో నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరిగింది. యువత రంగులు చల్లుకుంటూ కోలాహలంగా గడిపారు. పెద్దసంఖ్యలో చేరడంతో ప్రాంతం భక్తులతో కళకళలాడింది. బోగోలు పాల సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని విగ్రహం వద్ద ఏడు కేజీల లడ్డూకి వేలంపాట జరిగింది. బోగోలుకు చెందిన మట్టెపు పరంధామయ్య రూ. 12,700లకు సొంతం చేసుకున్నారు. విజయగణపతి ఆలయం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. బిట్రగుంట ఎస్సై నాగభూషణం, సిబ్బంది గణేష నిమజ్జనం సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

తుమ్మలపెంట, కొత్తసత్రం, (కావలి గ్రామీణం) : వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాలను ఆదివారం నిమజ్జనానికి ట్రాక్టర్లు, లారీల్లో మండలంలోని తుమ్మలపెంట, కొత్తసత్రం, రాముడుపాలెం, చెన్నాయపాలెం, సముద్ర తీరానికి తరలించారు. గ్రామాల్లో ఉదయం వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు ఉట్టికొట్టే కార్యక్రమం జరుపుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కావలి డీఎస్పీ రాఘవరావు ఆధ్వర్యంలో కావలి సీఐలు, ఎస్సైలు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



నిమజ్జనానికి ఊరేగింపుగా వెళుతున్న యువకులు



గ్రామోత్సవంలో యువకులు కేరింతలు



తాటిచెట్ల పాళెంలో సముద్రస్నానాలు



విచిత్ర వేషగాడితో చిన్నారులు

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

దగదర్తి : మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. దగదర్తి, మనుబోలుపాడు, ధర్మవరం, లింగాలపాడు, చెన్నూరు, సిద్ధారెడ్డిపాళెం లోని పలు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అట్టహాసంగా నిమజ్జనానికి తరలించారు. తురిమెర్లలో మిత్రమండలి ఆధ్వర్యంలో సత్రం వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఉపసర్పంచి మధుసూదనరావు, మిత్రమండలి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



కావలి : పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు



దగదర్తి : మనుబోలుపాడులో వినాయకునికి యువకుల పూజలు



తీరంలో నిమజ్జనం చేసేందుకు వచ్చిన విద్యార్థులు



రంగులు చల్లుకుంటున్న యువత



కావలిలో ప్రతిమ వద్ద యువకుల నృత్యాలు



దగదర్తి : తురిమెర్లలో వినాయకునికి పూజలు



కావలి

మానస : వివిపీ-2
లత : అర్జున్‌రెడ్డి
స్రవంతి : జయ జానకి నాయక
వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి

భారీగా లడ్డూల వేలం

కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో వినాయప్రతిమల వద్ద ఉంచిన లడ్డూలను ఆదివారం నిర్వాహకులు వేలం నిర్వహించారు. వాయునందనప్రెస్ ప్రాంతంలోని చిత్తాతూరివారి వీధిలో పట్టణ తెదేపా అధ్యక్షుడు అమరా వేదగిరిగుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో సోమిశెట్టి సాయికిరణ్ రూ. 7,200లకు లడ్డూని దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్ అమరా విజయలక్ష్మి, సాదు శ్రీధర్, ఎస్. ఎస్. రవి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 3వ వార్డు సపోటతోట వినాయకుని ప్రతిమ వద్ద నిర్వహించిన వేలం పాటలో కిరణ్ కుమార్‌రెడ్డి రూ. 98,216లకు వేలం పాడి స్వామివారి లడ్డూ దక్కించుకున్నారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ వారు శ్రీనివాసులరెడ్డి, సన్నిబోయిన కమల్ కుమార్, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



లడ్డూని వేలం వేస్తున్న దృశ్యం

350 విగ్రహాల నిమజ్జనం

కావలి పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని తీరంలో తుమ్మలపెంట, కొత్తసత్రం, చెన్నాయపాలెం ప్రాంతాల్లో ఆదివారం 350కి పైగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు సీఐ అశోక్‌వర్ధన్ తెలిపారు. నిమజ్జనం చేసే సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్సైలు, ముగ్గురు ఏఎస్సైలు, 25 మంది పోలీసు సిబ్బంది, 17 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 30 మంది గజ ఈతగాళ్లను బందోబస్తులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



బందోబస్తును నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

కావలి

సెల్‌ఫోన్ చోరీపై కేసు

ఉలవపాళ్ల(దగదర్తి), న్యూస్‌టుడే: మండలంలోని ఉలవపాళ్ల సమీపంలో సెల్‌ఫోన్ చోరీపై అందిన ఫిర్యాదు మేరకు ఆదివారం రాత్రి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నెల్లూరుకు చెందిన సుందరం ఒంగోలు నుంచి నెల్లూరు వెళుతూ మార్గమధ్యంలో ఉలవపాళ్ల వద్ద కారు ఆపి నిద్రిస్తున్నాడు. ఈసమయంలో దొంగలు అతని సెల్‌ఫోన్ చోరీ చేశారు. ఈ విషయమై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఖాళీ స్థలాలు.. వ్యాధి కారకాలు

కావలి, న్యూస్‌టుడే

పట్టణంలో నివాసాల చుట్టూ ఉన్న ఖాళీ స్థలాలు సమస్యగా మారాయి. వర్షాకాలం వస్తుందంటేచాలు ఖాళీస్థలాల్లో చేరుతున్న వర్షపునీటితో ఆవాసాలు మురికికూపాలుగా మారుతున్నాయి. ఫలితంగా వ్యాధులు ప్రబలుతూ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఖాళీస్థలాలకు పన్నులు వసూలు చేసే శ్రద్ధ వీటి యజమానులపై చర్యలు తీసుకుని రక్షణ చర్యలు చేపట్టడడంలో పుర అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఖాళీస్థలాలు మినీ డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. ఖాళీస్థలం చుట్టూ ఉండే నివాసాల వారు తడి, పొడి వ్యర్థాలను ఇందులోనే వేస్తున్నారు. దీంతో పందులు, దోమలు చేరి ప్రమాదకరంగా మారాయి. మరోవైపు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. పట్టణంలో ఖాళీస్థలాలతో కలుగుతున్న అనర్థాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

పట్టణంలో అధికారికంగా 600లకు పైనే ఖాళీస్థలాలు ఉన్నాయని పుర అధికారులు చెబుతున్నారు. వీటిలో 70 శాతం స్థలాల యజయానులకు నోటీసులు ఇచ్చామని, మరో 30 శాతం స్థలాల యజమానులు ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి ఉందన్నారు. వీరి చిరునామాలు తెలుసుకునేందుకు చూస్తున్నామని అధికారులు అంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పాతవూరు, రాజీవ్‌నగర్, పుల్లారెడ్డినగర్, బాపూజీనగర్, వెంగళరావునగర్, బాలకృష్ణారెడ్డినగర్, శాంతినగర్, సంకులవారితోట, చేవూరివారితోట ప్రాంతాల్లో ఈ పరిస్థితి అధికంగా ఉంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నీరు ఈస్థలాల్లో చేరడంతో వ్యాధులు అధికంగా సంక్రమిస్తున్నాయి. విషజ్వరాలు అధికంగా నమోదవుతున్నాయి. డెంగీ కారక దోమలు ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దోమల ఉత్పత్తికి మరోకారణంగా మారుతున్న ఖాళీ స్థలాలపైనా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

దోమల ఉత్పత్తి, పందుల సంచారం



ఖాళీ స్థలాల్లో పందులు

ఇలా చేస్తే మేలు

- ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులు ద్వారా వీటిని పరిశుభ్రం చేయించాలి. లేదా పుర పాలక సంఘమే వారి నుంచి పన్నులు వసూళ్లుచేసి శుభ్రం చేయాలి. ఇలా ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు తొలగి నివాసాలకు పందులు, కుక్కల బెడద తగ్గుతోంది.
- వర్షపునీరు నిల్వలేకుండా ఖాళీస్థలాల్లోకి చేరే నీరు మురుగునీటి కాలువల ద్వారా బయటకు వెళ్లేలా స్థలాల యజామనులు చర్యలు తీసుకునేలా చూడాలి
- స్థల యజమానులు ముందుకు రాకపోతే పుర అధికారులే పరిశుభ్రం చేయించి అందుకైన ఖర్చులు తెలిపే బోర్డులు ఏర్పాటుచేయాలి. ఎవరైనా ఈ స్థలాలు కొనుగోలుచేస్తే రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో వాటికి సంబంధించిన నగదును వసూలుచేయాలి.
- ఖాళీస్థలాల విషయంలో వర్షాల కంటే ముందుగానే స్పందించి చర్యలు చేపట్టాలి.

కోర్టు కేసుల్లో ఉండే స్థలాలే అధికంగా ఉన్నాయి

ఎ.వెంకటేశ్వర్లు, కమిషనర్

పట్టణంలో ఖాళీస్థలాలు అధికంగా కోర్టు కేసుల్లో ఉన్నాయి. దీంతో కేసులు తేలే వరకు ఎవరూ వీటిని పట్టించుకోవడంలేదు. చాలా స్థలాల యజమానుల చిరునామాలు కూడా దొరకడంలేదు. అయినా నేను కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి 340 ఖాళీస్థలాలకు రిజిస్ట్రేషన్ విలువపై రెండు శాతం పన్ను విధించాం. వీటిపైన దృష్టి సారిస్తాం.

ఈ చిత్రం చూడండి. ఖాళీ స్థలాల్లోని పెరిగిన పిచ్చిమొక్కల పొదలు ఇవి. నివాసాలను ఆనుకుని పెద్ద పెద్ద పొదలుగా మారడంతో పందుల నివాసాలకు ఆవాసాలుగా మారాయి. దీంతో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారవుతోంది.



ఖాళీస్థలాల్లో పెరిగిన మొక్కలు, ఇక్కడే పందులు

ఈ చిత్రం చూడండి. ఖాళీ స్థలాల్లో నీరు నిలిచిన దృశ్యమిది. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఖాళీస్థలాల్లోని నీరు ఎటూ వెళ్లేందుకు అవకాశం లేక నెలల తరబడి ఇక్కడే నీరు నిలిచిపోతోంది. దీంతో దోమల ఉత్పత్తికి నిలయంగా మారుతోంది.



నివాసాల ఖాళీ స్థలాల్లో నిలిచిన మురుగునీరు

ఈ చిత్రం చూశారా? పట్టణంలోని రాజీవ్‌నగర్‌లోని నివాసాల మధ్య ఖాళీ స్థలాలు ఇవి. ఈప్రాంతంలో ప్రతి ఇంటి చుట్టూ ఇలా ఖాళీ స్థలాలు ఉన్నాయి. మురుగునీరైనా, వర్షపునీరైనా ఈ ఖాళీ స్థలాల్లోకి చేరుతోంది. నిల్వ ఉన్న నీటిలో వ్యర్థాలు కుళ్లి నీరు ఇంకే వరకు ఉంటున్నాయి. దీంతో భరించలేని దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఈ ప్రాంతవాసులు దోమకాటుతో అల్లాడిపోతున్నారు.



రాజీవ్‌నగర్‌లో నివాసాల మధ్య ఖాళీ స్థలం

దివ్యాంగులకు అండగా తెదేపా



దివ్యాంగులకు పాస్‌లు అందిస్తున్న ఎం.నాగేశ్వరరావు

బిట్రగుంట, న్యూస్‌టుడే: దివ్యాంగులకు అండగా తెలుగు దేశం పార్టీ నిలుస్తుందని బోగోలు మండల తెదేపా అధ్యక్షులు ఎం. నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం కప్పరాళ్లతిప్పలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో కావలి ఆర్టీసి వారు సమకూర్చిన ఆర్టీసీ బస్‌పాస్‌లను దివ్యాంగులకు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసులుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల సేవాసంస్థ అధ్యక్షులు టీసీ మాల్యాద్రినాయుడు, కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పులికం శ్రీహరిరెడ్డి, బోగోలు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు సంజయ్, కావలి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ డివి. బసవయ్యనాయుడు, ఎన్ఎంయూ కార్యదర్శి ఎస్‌కె. మస్తాన్, పి. భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నరకానికి నకలు తురిమెర్ల రహదారి

తురిమెర్ల (దగదర్తి), న్యూస్‌టుడే: మండలంలోని తురిమెర్ల రహదారి ప్రయాణికులకు నరకం చూపుతోంది. చెన్నూరు- బుచ్చి రహదారి నుంచి తురిమెర్ల గ్రామంలోకి వెళ్లే రహదారి అడుగడుగునా గుంతలతో నిండిపోయింది. దీంతో వర్షం కురిస్తే బురదమయంగా మారుతోంది. ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రహదారిపై గ్రావెల్ సరిగా వేయకపోవడంతో అంచులు కొట్టుకుపోయి వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. బురదలో భారీ వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో బస్సులు కూడా గ్రామంలోకి రావడం లేదని గ్రామస్థులు చెప్పారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, బురదలో బుచ్చి- చెన్నూరు రహదారి వరకు వెళ్లి అక్కడ నుంచి వాహనాల్లో వెళుతున్నారు. రహదారి పరిస్థితిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రహదారిపై ప్రయాణించాలంటేనే ఇబ్బందిగా ఉందని వారు చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న రహదారిపై బురదలో ఇరుక్కున్న లారీ

మహిళలకు ముగ్గుల పోటీలు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా రామ్మూర్తిపేటలోని ఆర్డీవో కార్యాలయం ఎదురువీధిలో ఎస్‌వీఎస్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. అయిదుగురు మహిళలకు బహుమతులు ప్రకటించారు. ఈకార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ అభిమాన సంఘం కావలి పట్టణ అధ్యక్షులు ఎం.వి.సిద్ధు, కోటేశ్వరరావు, డి.శ్రీనివాసులు, స్వరూప్, సాయిచరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు

నార్తుఆములూరు(అల్లూరు),న్యూస్‌టుడే: మండలంలోని నార్తుములూరు నుంచి బట్రకాగొల్లు వెళ్లే రోడ్డులో ఊట చెరువు సమీపంలో కల్వర్టు మరమ్మతులకు గురై ప్రమాదకరంగా మారింది. కల్వర్టుకు సంబంధించిన రక్షణ గోడ శిథిలమైంది. కూలిపోయే స్థితిలో ఉంది. కల్వర్టుకు సంబంధించి రోడ్డు మరమ్మతులకు గురైంది. దాదాపు ఒక అడుగు కూలిపోయింది. గత ఏడాది వర్షాల సమయంలో దెబ్బతింది. ఆసమయంలో హడావుడిగా పనులు చేసి వదిలివేశారు. ప్రస్తుతం కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గం ద్వారా నాలుగు గ్రామాల ప్రజలు ప్రయాణం చేస్తుంటారు. పొలాలకు పోయేందుకు రైతులు ఈ దారి వినియోగిస్తుంటారు. అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



శిథిలమైన కల్వర్టు



మరమ్మతులకు గురైన రోడ్డు

వేరుశనగ రైతుల్ని ఆదుకోవాలి

బిట్రగుంట , న్యూస్‌టుడే: నష్టాలతో కుంగిపోయిన వేరుశనగ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బోగోలు మండల వైకాపా నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం బోగోలులోని వైకాపా కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో వైకాపా జిల్లా, మండల నేతలు టి. పెంచలయ్య, ఎం. వీరరఘు, పి. అంకులయ్య, ఎం. శ్రీనివాసులు, ఏ. కళ్యాణ్‌కుమార్, ఎస్‌కె. నాయబ్‌రసూల్, ఎం. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలో అయిదు వేల ఎకరాల వరకు వేరుశనగ వేసిన రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. వర్షం దెబ్బతీయడం, ధరలు లేకపోవడం దళారుల దోపిడీతో అప్పుల్లో కూరుకుపోయారన్నారు. బీద సోదరులు మస్తాన్‌రావు, రవిచంద్ర, జిల్లాకు చెందిన వ్యవసాయశాఖామంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.

గేటు లేక విద్యార్థులకు ఇబ్బందులు

నార్తుమోపూరు (అల్లూరు), న్యూస్‌టుడే: అల్లూరు మండలంలోని నార్తుమోపూరు పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులకు అసౌకర్యంగా మారింది. గతంలో గేటు ఉండగా కొన్ని అవసరాల కోసం పగులకొట్టారు. గేటు లేకపోవడంతో పాఠశాల లోపలికి పశువులు వస్తున్నాయి. దీంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంది. గేటుకు ఇరువైపులా ఉండే గోడలు పగుల కొట్టారు. గేటు పునరుద్ధరణ చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

మట్టిలో మాణిక్యాన్ని వెలికితీసిన ఘనత నెల్లూరీయులదే

సాంస్కృతికం, న్యూస్‌టుడే: మట్టిలో మాణిక్యంను వెలికితీసినట్లు తనను సినీ పరిశ్రమకు పరిచయం చేసి.. ఈ స్థాయికి చేర్చిన ఘనత నెల్లూరీయులకే దక్కుతుందని ప్రముఖ సినీ నటుడు బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్‌బాబు పేర్కొన్నారు. నెల్లూరులో ఆదివారం జరిగిన మలయాళీ అసోసియేషన్ వారి ఓనం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విలేకరుల వద్ద వ్యక్తం చేసిన పలు అంశాలు ఆయన మాటల్లోనే.. నెల్లూరుకు చెందిన దర్శకుడు సాయిరాజేష్ తనకు తొలి చిత్రమైన హృదయ కాలేయంలో అవకాశం కల్పించి రెండు తెలుగు రాష్ట్రాలలో అద్భుతమైను గుర్తింపును తెచ్చి పెట్టారు. ఆయన ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నా. ఎందరో మహానుభావులను అందించిన ఈ గడ్డకు, ఇక్కడి ప్రజలకు రుణపడి ఉంటా.. మారుమూల ప్రాంతమైన సిద్ధిపేట జిల్లా మిట్టపల్లి గ్రామంలోని సాధారణ కుటుంబానికి చెందిన తన అసలు పేరు నరసింహాచారి. సినిమాకోసం దర్శకుడు సంపూర్ణేష్‌బాబుగా పేరు మార్చారు. పెద్దగా చదువుకోకపోయినా పెళ్లి అయిన తరువాత.. ఇద్దరు పిల్లలు ఉన్న నేను సినిమా పరిశ్రమలో ఎవరి అండదండలు లేకుండా అనుకోకుండా లభించిన అవకాశంతో గుర్తింపు తెచ్చుకున్నాను. చిన్నతనం నుంచి ఉపేంద్ర గెటప్ అంటే చాలా ఇష్టం. అలా ఆయన గెటప్‌లో పిచ్చిగా తిరిగే వాడిని. అదే నాకు సినిమాల్లో అవకాశాన్ని తెచ్చి పెట్టింది. తొమ్మిది రోజులే ఉన్న బిగ్‌బాస్ టీవీ రియాలిటీ షో నాకు జీవిత అనుభవాన్ని చ్చింది. కళ పట్ల ఉన్న మమకారమే నటుడిగా నిలబెట్టింది. పెద్ద హీరోని అయిపోవాలనే ఆశలేమి లేవు.. నటుడిగా మంచి పేరుతెచ్చుకోవడమే ఆశయం. త్వరలో కొబ్బరిమట్ట చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. మరో చిత్రంలో సైతం నటిస్తున్నా.

ఆనందోత్సాహాలతో ఓనం సంబరాలు

మలయాళీలు మనసున్న మంచి మనుషులు: సంపూర్ణేష్‌బాబు



పుష్పాలతో తీర్చిదిద్దిన ముగ్గులతో స్వాగతం పలుకుతున్న మళయాళీ యువతులు



వేడుకలను జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభిస్తున్న నటుడు సంపూర్ణేష్‌బాబు

సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆనందోత్సాహాల నడుమ నెల్లూరు పురమందిరంలో మలయాళీలు ముందస్తు ఓనం పండుగ సంబరాలను జరుపుకొన్నారు. ఆట పాటల సంప్రదాయ నృత్యాల నడుమ వేడుకలు సందడిగా సాగాయి. మలయాళీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ వేడుకలను ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు, కళాసంఘాల గౌరవాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డితో కలిసి జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపూర్ణేష్‌బాబు ప్రేక్షకుల కోరిక మేరకు డైలాగ్‌లను చెప్పి ఆకట్టుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అదృష్టం ఉంటే ఐశ్వర్యారాయ్ కావచ్చు.. మనసుంటే మదర్ థెరిసా అయిపోవచ్చు.. కానీ పూర్వజన్మ సృకృతంతోనే మీ అందరి అభిమానం పొందగలిగానన్నారు. మనసున్న మంచి మనుషులు మళయాలీలన్నారు. నెల్లూరుకు చెందిన సాయిరాజేష్ (స్టీవెన్ శంకర్) ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరయ్యానన్నారు. ఇంతమంది జరుపుకునే వేడుకల్లో తనను భాగస్వామిని చేయటం ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు. కళాసంఘాల గౌరవాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మలయాళీలతో తనకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ఆత్మీయాభిమానులకు మారుపేరుగా నిలిచే మలయాళీలు అభివృద్ధి చెందుతూ ఆనందంగా జీవించాలని ఆకాంక్షను వ్యక్తంచేస్తూ వారికి ఓనం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మలయాళీ యువతులు ప్రత్యేకంగా పుష్పాలతో ముగ్గును తీర్చిదిద్ది ముఖ్య అతిథులకు ఆహ్వానం పలికారు. జిల్లా మలయాళీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.కె.నందకుమార్, కార్యదర్శి సి.ఎస్.శివరామన్ ఆధ్వర్యలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా మలయాళీ అసోసియేషన్ ఆంధ్ర యూనిట్ అధ్యక్షులు డేవిస్‌కొట్లీ, ఉపాధ్యక్షులు సౌభద్రనాయర్, కోశాధికారి చాచప్పన్, సహాయ కార్యదర్శి జాయ్ జోసెఫ్‌లతో పాటు డాక్టర్ శ్రీవాత్సవకుమార్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి మలయాళీ సంప్రదాయ వంటలతో విందు భోజనాలను వడ్డించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిన కళాకారులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా జ్ఞాపికలను అందజేశారు. టీవీ నటుడు దోర్నాల హరిబాబు, అమీర్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు అమీర్‌జాన్, పలువురు ప్రముఖులు, వివిధ జిల్లాలకు చెందిన మలయాళీలు పాల్గొన్నారు.



కేరళ యువతుల సంప్రదాయ నృత్య ప్రదర్శనలు

సీపీఎస్ రద్దు కోరుతూ రేపు కలెక్టరేట్ వద్ద నిరసన

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న లోపభూయిష్టమైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలంటూ 29వ తేదీన నగరంలోని కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని సూచించారు.

తహశీల్దారు ఇంట అనిశా సోదాలు

రూ.2.15 లక్షలు స్వాధీనం ● న్యాయమూర్తి ఎదుట హాజరు, రిమాండుకు ఆదేశాలు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు పట్టుబడ్డ బాలాయపల్లి తహశీల్దారు పోకూరు రాంబాబు ఇంట అధికారులు సోదాలు నిర్వహించారు. శనివారం స్థానిక తహశీల్దారుకు గొట్టికాడుకు చెందిన గిరిజన రైతు చెంచయ్య పట్టాదారు పాసు పుస్తకం కోసం తహశీల్దారుకు రూ.30 వేలు లంచం ఇవ్వడంతో అనిశా డీఎస్పీ మహేశ్వరరెడ్డి మాటు వేసి అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయన నివాసం ఉంటున్న వెంకటగిరిలో సోదాలు చేయడానికి ప్రయత్నం చేసినా కుటుంబీకులు ఇంట్లో లేకపోవడంతో అనిశా వర్గాలు ఇంటికి తాళాలు వేసి సీజ్ చేశాయి. ఆయన భార్య తిరుపతి నుంచి వచ్చాక మళ్లీ ఆదివారం అనిశా అధికారులు వెంకటగిరిలో సోదాలు సాగించారు. ఈ సందర్భంగా రూ.2.15 లక్షల నగదు లభ్యమవడంతో ఈ సొమ్మును అనిశా స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అయితే ఆ నగదును తాము బంగారు ఆభరణాలు కుదవ పెట్టి నగదు తెచ్చుకున్నట్లు చెబుతున్నట్లు సమాచారం. శనివారం నెల్లూరుకు తరలించిన రాంబాబును రాత్రి నగరంలోని రెండో పోలీసు స్టేషన్‌లో ఉంచినట్లు సమాచారం. ఆదివారం ఉదయం మళ్లీ అనిశా కార్యాలయానికి తీసుకొచ్చి విచారణ సాగించారు. స్థానిక ఓ చిరుద్యోగిని కూడా విచారించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా తహశీల్దారుకు స్థానికంగా ఉండే దళారీలు ఎవరనే కోణంలోనూ ఆరాతీసినట్లు సమాచారం. అనంతరం తహశీల్దారును న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా రెండు వారాలు రిమాండుకు ఆదేశించినట్లు తెలిసింది.



అనిశా అధికారులతో వాహనంలో వెళ్తున్న తహశీల్దారు

కన్న కలలు.. కల్లలు

పేదరికంలో వచ్చిన ఉద్యోగం
బిడ్డలను చూసి అమ్మానాన్నల ఆనందం
విద్యుదాఘాతంతో యువ ఇంజినీర్ల దుర్మరణం

తడ ,న్యూస్‌టుడే

తడ మండలం అండగుండాల గ్రామంలో వినాయక నిమజ్జనోత్సవంలో ఆదివారం రాత్రి విద్యుదాఘాతంతో మృత్యువాత పడ్డ ఇద్దరు యువ ఇంజినీర్ల కుటుంబాలు కన్నీటి సంద్రాలయ్యాయి. కూలీ నాలీ చేసుకుంటూ ఎంతో కష్టపడి ఇంజినీర్లుగా చదివించిన చేనేత కార్మికులకు పుత్రశోకం మిగిలింది. చేతికందొచ్చిన కన్నబిడ్డలు




మృతులు యువకృష్ణ, శ్రీనివాసులు

ఇప్పుడిప్పుడే ఉద్యోగాల్లో కుదురుకుంటున్నారు. ఒకరు ఇంకా నెల జీతం తీసుకోలేదు. మరొకరు ఉద్యోగంలో చేరి రెండో నెల గడుస్తోంది. సొంతూరులో జరిగే గణేశ్ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొనేందుకు వచ్చి విగతజీవులుగా మారారు. బిడ్డలు ప్రయోజకులయ్యారనుకున్న సంతోషం ఆ తల్లిదండ్రులకు ఎక్కువ కాలం నిలవలేదు. విధికి కన్నుకుట్టిందో ఏమో గానీ అప్పటిదాకా ఎంతో ఉత్సాహంగా కళ్లముందు ఉట్టి కొట్టేకార్యక్రమంలో పాల్గొన్న బిడ్డలు నిమజ్జనానికి వెళ్లిన కాసేపటికే విద్యుదాఘాతానికి గురయ్యారన్న పిడుగు లాంటి వార్త చెవిన పడింది. ఇంకేముంది విద్యుత్తు తీగ ఇద్దరు యువకులను మింగేసింది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

- ఇద్దరు ఇంజినీర్లు చేనేత కార్మికుల పిల్లలు. చేనేతకు ఆదరణ కరవైనప్పటికీ చాలీచాలని కూలి డబ్బుతో కాపురాలు నెట్టుకొస్తూ ఒక పూట తిని మరో పూట వస్తులుండి పిల్లలను ప్రయోజకులను చేశారు. ఇద్దరు ఇంజినీరింగ్ పూర్తిచేశారు. ఇక చేతికి అందొచ్చారులే కష్టాలు తీరుతాయనుకున్న ఆ తల్లిదండ్రుల మొర దేవుడు కూడా ఆలకించలేదు. విద్యుత్తుతీగ రూపంలో మృత్యువు కబళించి వారికి గర్భశోకాన్ని మిగిల్చింది.

తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు : పిచ్చిక రామారావు, మునిలక్ష్మి దంపతులకు యువకృష్ణ ఒక్కడే సంతానం. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకుని చదివించారు. ఇంజినీరింగులో ఈసీఈ పూర్తిచేశారు. ఏడాదిగా ఉద్యోగం కోసం వెతుకులాడుతున్నారు. ఈ క్రమంలో గతనెలలో బెంగళూరులో బెంజ్ కార్ల కంపెనీలో ఉద్యోగం దొరికింది. ఉద్యోగం చేస్తూనే అక్కడే క్యాడ్ కోర్సు కూడా చేస్తున్నారు. ఒక నెల జీతం తీసుకున్నారు. రెండో నెల గడుస్తోంది. వినాయక చవితికి వచ్చిపోరా అని తల్లి మునిలక్ష్మి పిలవడంతో అమ్మను చూసినట్లుంటుంది, తోటి స్నేహితులతో సరదాగా గడిపివెళ్దామనుకుని శుక్రవారం పండక్కి వచ్చారు. తల్లిదండ్రులు కూడా బిడ్డకు ఉద్యోగం వచ్చిందన్న సంతోషంతో వినాయకుడికి పూజ కూడా బాగా చేశారు. చుట్టుపక్కల వారికి కూడా సంతోషంగా తమవాడికి ఉద్యోగం వచ్చిందని చెప్పుకున్నారు. ఈలోగా జరిగిన అనుకోని సంఘటనతో కన్నబిడ్డను కోల్పోయారు. యువకృష్ణ మరణంతో ఆతల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. బోరున విలపించడం చూపరులను కంట తడి పెట్టించింది.

నెలాఖరులో జీతం వస్తుంది నాన్నా : నెలాఖరులో జీతం వస్తుంది నాన్నా. పంపిస్తాను అప్పులేవైనా ఉంటే తీర్చేయ్ అన్న బిడ్డ జీతం తీసుకోకుండానే కన్నుమూయడంతో ఆ తండ్రి వేదన అంతా ఇంతా కాదు. విద్యుదాఘాతంతో అశువులు బాసిన మరో ఇంజినీరు పిచ్చిక శ్రీనివాసులు తల్లిదండ్రులు వీర రాఘవులు, పద్మావతి. వీరికి ఇద్దరు సంతానం. పెద్ద వాడు శ్రీనివాసులు. ఇంజినీరింగులో ఐటీ పూర్తిచేశారు. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇటీవలే ఉద్యోగం సంపాదించారు. తమ్ముడ్ని కూడా బాగా చదివిద్దాం అమ్మా ఇక నాకు ఉద్యోగం వచ్చింది కదా అని ఫోన్‌లో చెప్పడంతో ఆమె ఎంతో మురిసిపోయింది. తోటి స్నేహితులతో ఆడిపాడి చాన్నాళ్లవడంతో వినాయక చవితికి సొంతూరికి వచ్చారు. బంధువులు, స్నేహితులతో సరదాగా గడిపారు. సోమవారం ఉదయం 5 గంటలకు బయల్దేరాలి. నిమజ్జనం వరకు వెళ్లొస్తానని చెప్పిన కన్న బిడ్డ శవమై రావడంతో ఆ తల్లిదండ్రుల రోదల చెప్పనలవి కాకుండా ఉంది. ఒక్కసారిగా తల్లి పద్మావతి కుప్పకూలిపోయింది. అందరూ నిశ్చేష్టులయ్యారు. భగవంతుడా ఎందుకిలా జరిగిందంటూ ఊరు ఊరంతా కళ్లనిండా నీళ్లు పెట్టుకుంది.

నిమజ్జనంలో అపశ్రుతి

(మొదటిపేజీ తరువాయి) విద్యుదాఘాతం కారణంగా మృతి చెందాడు. కాలనీలో వినాయక చవితి వేడుకలు జరుగుతుండగా విద్యుత్తు దీపాలంకరణ చేశారు. ఆ సమయంలో వర్షం రావడంతో అటుగా వెళుతుండగా కాలు జారి విద్యుత్తు తీగపై పడడంతో వైరు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. దాంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యంలో మృతి చెందినట్లు కుటుంబికులు తెలిపారు. మృతుడు వెంకయ్య కోట క్రాస్ రోడ్డు వద్ద టింబర్ డిపోలో దినసరి కూలీ పనిచేసి జీవనం సాగిస్తుంటాడు. కాలనీలోని పేర్నాటి రమణయ్య ఆదిలక్ష్మిలకు వెంకయ్య ఏకైక కుమారుడు కావడంతో ఆ తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు.

ప్రమాదంలో యువకుడి మృతి

రేబాల(బుచ్చిరెడ్డిపాళెం),న్యూస్‌టుడే: రహదారిపై నడిచి వెళుతున్న ఓ యువకుడిని ద్విచక్రవాహనం ఢీకొనడంతో మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని రేబాలలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మఠం కాలనీకి చెందిన పల్లం నరసింహులు(35) రేబాల పంచాయతీ అమ్మవారి తోపు వద్ద నివాసం ఉంటూ చెరువు వద్ద కాపలాగా ఉంటున్నాడు. ఈ క్రమంలో రాత్రి తన భార్యతో కలసి నడుచుకుంటూ వస్తుండగా దామరమడుగు నుంచి బుచ్చికి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. ద్విచక్రవాహనంపై ఉన్న యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని నెల్లూరుకు తరలించారు. ఈ మేరకు ఎఎస్సై నాగశివారెడ్డి కేసు నమోదు చేశారు.

మెరైన్ పోలీసుల ముమ్మర గస్తీ

తూపిలిపాళెం(వాకాడు), న్యూస్‌టుడే : వాకాడు మండలంలో తూపిలిపాళెంలో గత రెండు రోజులుగా జరుగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమంలో తీరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఉండేలా దుగరాజపట్నం మెరైన్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మెరైన్ పోలీసులు పడవల్లో తీరంలో తిరుగుతూ భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. మెరైన్ పోలీసులు రాజు, వర్దన్, రాజేష్ తదితరులు పడవల్లో తీరంలో గస్తీ విధుల్లో ఉన్నారు.

ఎన్ని మలుపులో.. ఎన్ని కోణాలో

(మొదటిపేజీ తరువాయి) లేదని పేర్కొన్నారు.

పట్టణ ఎమ్మెల్యే అనీల్ విచారణ వాయిదా

బెట్టింగ్ కేసులో విచారణకు హాజరుకావాల్సిన నెల్లూరు పట్టణ ఎమ్మెల్యే అనీల్‌కుమార్‌యాదవ్ విచారణ వాయిదా



పోలీసు బందోబస్తు

పడింది. వాస్తవానికి ఆదివారం మధ్యాహ్నం ఆయన విచారణకు రావాల్సి ఉంది. ఎమ్మెల్యే విచారణకు ముందు ఆయన బంధువు రూప్‌కుమార్‌యాదవ్‌ను విచారించాలని పోలీసులు భావించారు. రూప్‌కుమార్ కోసం ప్రయత్నిస్తే అతను అందుబాటులో లేరు. వ్యక్తిగత పనులపై అహోబిళం వెళ్లినట్లు తెలుసుకుని సమాచారం అందించారు. దీంతో తాత్కాలికంగా అనీల్‌కుమార్ విచారణ వాయిదా వేయాలని పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. రూప్‌కుమార్ విచారణ ముగిసిన తర్వాత.. అనిల్‌ను రెండో విడత విచారణకు పిలవాలా? వద్దా? అనే విషయమై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. దీంతో బెట్టింగ్ కేసుకు సంబంధించి పోలీసు విచారణ ఒక కొలిక్కి వచ్చినట్లే.

తదుపరి వ్యూహం ఏమిటి?

విచారణ ముగిసిందని చెప్పిన పోలీసులు.. తదుపరి వ్యూహం ఏంటనే దానిపై పలురకాల ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. రెండు విడతల్లో పెద్దగా ఆసక్తికరమైన కోణాలు వెలుగులోకి రాలేదు. మొదటి సారి అడిగిన ప్రశ్నలకు పోలీసుల దగ్గర స్పష్టమైన ఆధారాలు ఇంకా రాలేదా? కేసును ఇక ముందుకు తీసుకెళ్లకుండా ఇంతటితో ముగిస్తారా? అనే దానిపై పోలీసులు ఆలోచిస్తున్నారు. కేసులో ఇప్పటి వరకు సేకరించిన సమాచారం మొత్తాన్ని పూర్తి నివేదిక రూపేణా తయారు చేశారు. వాటిలో ఉన్న వివరాల ఆధారంగానే ఎమ్మెల్యేల విచారణ జరిగింది.

- మరోవైపు బెట్టింగ్ కేసులో కీలక నిందితులుగా ఉన్న తొమ్మిది మంది ప్రధాన బుకీలను మరోసారి విచారణ కోసం తీసుకోవాలని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల విచారణ పక్కనపెట్టి మళ్లీ బుకీలను పోలీసు కస్టడీకి తీసుకునే ప్రయత్నాలు చేయనున్నట్లు సమాచారం. వారిని కస్టడీకి తీసుకున్న తర్వాత ఎమ్మెల్యేలు చెప్పిన సమాధానాలతో మరోసారి వారిని ప్రశ్నించి.. వాస్తవాలు ఏంటి? పోలీసులు సంధించిన ప్రశ్నలకు వారి నుంచి ఏమైనా ఆధారాలు సేకరించటానికి ఆస్కారం ఉందా? ఎక్కడ కీలక సమాచారం లభిస్తుంది? ఇలాంటి వాటిపై విచారణ చేయాలన్న కోణంలో ఆలోచిస్తున్నారు. దీంతో బుకీలను మళ్లీ విచారణకు తీసుకున్న తర్వాతే అడుగులు ముందుకు వేయాలని పోలీసులు భావిస్తున్నారు.

పోలీసుల విచారణ జరిగిన తీరు

అధికారి: మీరు బెట్టింగ్‌కు పాల్పడ్డారా?
ఎమ్మెల్యే: లేదు
అ: బెట్టింగ్‌ను ప్రోత్సహించే విధంగా వ్యవహరించారా?
ఎ: లేదు
అ: బుకీలతో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయా?
ఎ: లేవు
అ: గోవాకు మీరు రెండో సారి వెళ్లారట?
ఎ: ఒకేసారి వెళ్లా. 2014 ఆగస్టులో కార్పొరేషన్ ఎన్నికలు ముగిశాక శిబిరాన్ని ఏర్పాటు చేశాం. అప్పుడు మాత్రమే వెళ్లా. శిబిరానికి మేయర్ అబ్దుల్ అజీజ్ నిధులు ఖర్చు చేశారని ఇప్పటి వరకు అనుకుంటున్నా. మీరు చెబుతున్నట్లు కృష్ణసింగ్ పెట్టాడా? లేదా? అనే విషయమై అజీజ్‌ను పిలిచి విచారించండి.
అ: మీకు బెంగళూరులో బ్యాంకు ఖాతా ఉందా?
ఎ: లేదు
అ: మీకు బ్యాంకు ఖాతా ఉన్నట్లు.. అందులో రూ.4 లక్షల నిల్వ ఉన్నట్లు సమాచారం ఉంది?
ఎ: ఇందులో వాస్తవం లేదు. ఒకవేళ మీరు అన్నట్లు రూ.4 లక్షలు ఉంటే ఎక్కడ కావాలంటే అక్కడ సంతకాలు చేస్తా. అందులో సగం నాకు ఇవ్వండి



పోలీసులతో వైకాపా నాయకుల వాగ్వాదం

అ: ఇంకా ఎక్కడైనా బ్యాంకు ఖాతాలు ఉన్నాయా?
ఎ: నెల్లూరు రామ్మూర్తినగర్‌లోని ఎస్‌బీహెచ్‌లో మాత్రమే నాకు బ్యాంకు ఖాతా ఉంది. దీని లావాదేవీల వివరాలను మీకు ఇస్తున్నా. అలాగే కుటుంబ సభ్యుల పేరిట ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలను కూడా అందిస్తున్నా. పూర్తిగా విచారించుకోండి.
అ: బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి తెలుసా?
ఉ: తెలుసు
అ: ఇక మీ విచారణ ముగిసింది. వెళ్లొచ్చు

- విచారణ ముగించుకుని వచ్చే సమయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి ఒక వినతిపత్రాన్ని అదనపు ఎస్పీ శరత్‌బాబుకు అందించారు. అందులో మూడు అంశాలను ప్రస్తావించారు.


1) బెట్టింగ్ కేసులో పోలీసులు అరెస్టు చేసిన తొమ్మిదిమంది బుకీల ఫోన్ నెంబర్ల ఏడాది వివరాలను తీసుకుని.. తరచూ వారు మాట్లాడిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పోలీసు అధికారులు, వాళ్ల డ్రైవర్లు, గన్‌మెన్లను నోటీసులు జారీ చేసి విచారణకు పిలవాలి.
2) పోలీసులు ప్రశ్నించిన విధంగా గోవా పర్యటన ఖర్చు కృష్ణసింగ్ భరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి మేయర్ అభ్యర్థి అజీజ్ ఖర్చు చేసినట్లు చెప్పాను. దీనిపై ప్రస్తుత మేయర్ అజీజ్ వివరణ కోరాల్సిన అవసరం ఉంది.
3) క్రికెట్ బెట్టింగ్ కేసులో చిన్న వారిని సుమారు 400 మంది వరకు అరెస్టు చేశారు. ఇందులో చిన్నవాళ్లే ఉన్నారు. బెట్టింగ్‌లకు పాల్పడుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు లేరా? ఆ దిశగా విచారణ సాగించాలి.

- దీనిపై జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణను కలిసి వినతిపత్రాన్ని అందించి ఎలాంటి చర్యలు లేకుండా హైకోర్టును ఆశ్రయించనున్నట్లు చెప్పారు.

కొద్దిసేపు ఉత్కంఠ

గ్రామీణ ఎమ్మెల్యే కార్యాలయం దగ్గర సుమారు వంద మంది కార్యకర్తలు చేరుకున్నారు. దీంతో ఆదివారం జరిగే విచారణలో ఏదో జరుగుతుందన్న ఒకింత ఆందోళన రేకెత్తింది. ఇదే సమయంలో పోలీసులు సైతం బందోబస్తు కట్టుదిట్టం చేశారు. దీంతో ఎలాంటి సంచలనాలకు ఆస్కారం లేని విధంగా విచారణ ప్రక్రియ ముగిసింది.

- గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి విచారణకు ముందు రోజు ఆయనకు సన్నిహితంగా ఉన్న బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డిని పోలీసులు విచారించినట్లు చెబుతున్నారు. అతని నుంచి కొంత సమాచారాన్ని సేకరించారు. ఆదివారం ఉదయం కూడా శ్రీకాంత్‌రెడ్డికి పోలీసులు ఫోన్ చేసి బెంగళూరు ఎందుకు వెళ్లారు, ఆ సమయంలో ఎందుకు ఫోన్ స్విచ్‌ను ఆఫ్ చేయాల్సి వచ్చింది? ఇలాంటి ప్రశ్నలు వేశారు. దీనికి శ్రీకాంత్‌రెడ్డి కొడుకు చదువు గురించి వెళ్లినట్లు చెప్పారని తెలిసింది. అదే సమయంలో శ్రీకాంత్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఒక ఛానల్(ఈటీవీ కాదు)లో ప్రసారం కావటంతో అనేక మంది సన్నిహితులు ఫోన్‌లు చేస్తున్నారని.. దీని దృష్ట్యా స్విచ్‌ను ఆఫ్ చేసినట్లు శ్రీకాంత్‌రెడ్డి వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా పార్టీ కార్యాలయం నుంచి పోలీసు కార్యాలయం వైపు వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. భారీ ఎత్తున కార్యకర్తలు అక్కడ చేరుకుని ఎమ్మెల్యేకు మద్దతుగా నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు వారిని మందలించారు. ఎమ్మెల్యే వారితో పాటు పార్టీ కార్యాలయానికి వెళ్లిపోయారు.



వాతావరణంలో మార్పులు.. తుపానులు..సునామీలు.. ప్రకృతి విపత్తు ఏదైనా ఇట్టే పసిగట్టేందుకు జిల్లా కేంద్రంలో ఎన్‌సీఆర్‌ఎంపీ(నేషనల్ సైక్లోన్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్టు)ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో చకచకా పనులు జరుగుతున్నాయి. మరో నెల రోజుల్లోపు ఈ ప్రాజెక్టును పూర్తిచేసి సేవలు అందుబాటులోకి తేవాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. విపత్తుల సమయంలో తీర ప్రాంతాల్లోని ప్రజలను సకాలంలో అప్రమత్తం చేయడమే గాక విలువైన ఆస్తులు, ప్రాణాలను కాపాడేందుకు ఈ ఎన్‌సీఆర్‌ఎంపీ ఎంతో దోహద పడుతుంది.

విపత్తులపై అప్రమత్తం!

సముద్రంలో వాతావరణ మార్పులు సూచించే చిత్రాలు

48 గంటల ముందే పసిగట్టేస్తుందిక..

జిల్లా కేంద్రంలో ఎన్‌సీఆర్‌ఎంపీ టవర్, డీఈవోసీ ఏర్పాటు ● శరవేగంగా నిర్మాణ పనులు

సెప్టెంబరు నెలాఖరుకు పూర్తి ● అక్టోబరు నుంచి వాతావరణ సేవలు ప్రారంభం

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

వాతావరణ విపత్తులను సకాలంలో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని తొమ్మిది తీర ప్రాంత జిల్లా కేంద్రాల్లో, 77 మండల కేంద్రాల్లో ఎన్‌సీఆర్‌ఎంపీ టవర్లు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందు కోసం మొత్తం రూ. 90 కోట్లు వెచ్చించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ప్రపంచ బ్యాంకు నుంచి ఈ నిధులను తీసుకొచ్చారు. శాటిలైట్ ద్వారా ఎప్పటికప్పుడు వాతావరణంలోని మార్పులు, వాయుగుండాలు, తుపానులు, సునామీ వంటి ఇతర విపత్తులను తెలుసుకునేందుకు రాష్ట్రంలోని విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, కృష్ణ, ఉభయగోదావరి జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ ఎన్‌సీఆర్‌ఎంపీ టవర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ తీరప్రాంత జిల్లాల్లోని మరో 77 మండలాల్లోనూ వీటిని ఏర్పాటు చేస్తారు. ఈ టవర్ పొడవు 30 మీటర్లు ఉంటుంది. శాటిలైట్ ద్వారా సముద్రంలో సంభవించే మార్పులను సేకరించేందుకు టవర్ పైభాగాన యాంటీనాలు అమరుస్తారు. వీటి ద్వారా విపత్తుల సమాచారం 48 గంటల ముందే తెలిసిపోతుంది. తద్వారా తీర ప్రాంతాల వాసులను ఆ సమయంలో అప్రమత్తం చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు, తుపాను షెల్టర్లకు, ఇతర ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా అధికారులకు అవకాశం ఉంటుంది. గతంలో ఈ పరిస్థితి ఉండేది కాదు. జిల్లాలోని పరిస్థితులను కూడా మన అధికారులు ఇతర వాతావరణ కేంద్రాల నుంచి సేకరించాల్సి వచ్చేది. వారిచ్చే సూచనలు, ఆదేశాలను అనుసరిస్తూ జిల్లా ప్రజలను అధికారులు అప్రమత్తం చేసేవారు. ఈ నేపథ్యంలో అనేక సార్లు ఇబ్బందులు కూడా ఎదురయ్యేవి. ఆయా వాతావరణ కేంద్రాల నుంచి సకాలంలో సమాచారం అందక అటు అధికారులు, ఇటు ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డ సంఘటనలు గతంలో అనేకం ఉన్నాయి.



ఎన్‌సీఆర్‌ఎంపీ టవర్

కలెక్టరేట్‌లో ఏర్పాటు

ఎన్‌సీఆర్‌ఎంపీ ప్రాజెక్టును జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ నిర్మాణ సంస్థకు అప్పగించారు. ఆ సంస్థ కన్‌స్ట్రక్షన్ లీడ్ ఇన్‌ఛార్జి సిరాజ్‌బాబా, టీసీఐఎల్ సూపర్‌వైజర్ ఎన్. పోలయ్య, శ్రీనివాసరావు తదితర సిబ్బంది పనుల నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. ప్రస్తుతం టవర్ ఏర్పాటుకు అవరమయ్యే బేస్‌ను నిర్మించారు. వచ్చే నెలాఖరులోపు టవర్ నిర్మాణాన్ని పూర్తిచేస్తారు. దీనికి అనుసంధానంగా కలెక్టరేట్‌లో డీఈవోసీ(డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేటింగ్ సెంటర్)ను ఏర్పాటు చేస్తారు. మండాలల్లో అయితే ఎంఈవోసీ(మండల ఎమర్జెన్సీ ఆపరేటింగ్ సెంటర్) ఏర్పాటు చేస్తారు. కలెక్టరేట్‌లోనే ఓ ప్రత్యేక గది, సిబ్బందిని కలెక్టరు ఏర్పాటుచేస్తారు. దీనివల్ల గతంలో ఉన్న ఇబ్బందులన్నీ అధిగమించినట్లే. ఈ కేంద్రం నుంచే జిల్లా కలెక్టరు జిల్లా వ్యాప్తంగా మానిటరింగ్ చేస్తారు. ఏదైనా విపత్తు తలెత్తితే ఆ ముప్పు సంభవించేదానికి రెండు రోజులు ముందుగానే తెలిసి పోతుంది. దాంతో వెంటనే కలెక్టరు ఆ కేంద్రం నుంచి జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా నేరుగా సమావేశం అయి తగిన సూచనలు ఇస్తారు. దాంతో ఆయా ముప్పులను సకాలంలో తప్పించుకునే అవకాశం ఉంటుంది. ఈ కేంద్రం ఏర్పాటుపై జిల్లా కలెక్టరు రేవు ముత్యాల రాజు ఎంతో శ్రద్ధతో ఉన్నారు. ఈ విపత్తుల సమయంలో రాష్ట్రం వ్యాప్తంగా ముఖ్యమంత్రి మానిటరింగ్ చేసేందుకు ఎస్ఈవోసీ(స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేటింగ్ సెంటర్)ను అమరావతిలోని ఏపీ సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నారు.



జాతీయ సంపద.. ప్రోత్సహించాల్సిన బాధ్యత!

న్యూస్‌టుడే, నెల్లూరు (వీఆర్సీ సెంటరు)

ఏటా ఆటగాళ్లకు అవార్డులు, ఆర్థిక సాయం ● క్రీడాభివృద్ధిలో సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ● రేపు అంతర్జాతీయ క్రీడాదినోత్సవం

దేశ ఖ్యాతిని ఇనుమడింపజేయడంలో క్రీడాకారుల ప్రాత ఎనలేనిది. వీరి ప్రతిభా పాఠవాలతో యావత్తు ప్రపంచంలోనే దేశానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందనడంలో అతిశయోక్తిలేదు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్, కపిల్ దేవ్, పీవీ సింధూ, సైనా నెహ్వాల్ ఇలా పలువురు క్రీడాకారులు భారత్ కీర్తి పతాకాన్ని ప్రపంచ వినువీధుల్లో ఎగురవేశారు. జాతీయ సంపద అయిన క్రీడాకారులను ఆదుకొని ప్రోత్సహించాల్సిన బృహత్తర బాధ్యత అందరిపైనా ఉందని చాటిచెబుతోంది సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్నా.. తగిన గుర్తింపు లభించని ఆటగాళ్లను గుర్తించి ఆదుకొనేందుకే ఈ ఫౌండేషన్ ఆవిర్భవించింది. ఇప్పటి వరకు 2500 మందికిపైగా క్రీడాకారులను గుర్తించి వారికి ఆర్థిక సాయం అందజేసింది. గత ఆరు సంవత్సరాల నుంచి క్రీడాకారుల మన్ననలు పొందుతున్న ఈ సంస్థ ప్రతి ఏడాది క్రీడా దినోత్సవం నాడు ప్రత్యేక కార్యక్రమం చేపడుతూ వస్తోంది. ఈ నెల 29న క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ సంస్థ అందిస్తున్న సేవలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

నెల్లూరు జిల్లా అంటేనే క్రీడాకారుల ఖిల్లాగా పేరుంది. అన్ని క్రీడల్లో ప్రతిభ ఉన్న ఆటగాళ్లు జిల్లాలో ఉన్నారు. జిల్లా స్థాయి నుంచి తమ ప్రతిభతో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించారు.. రాణిస్తున్నారు. సాఫ్ట్‌బాల్, హాకీ, బాస్కెట్ బాల్, ఖోఖో, కబడ్డీ, క్రికెట్, బ్యాడ్మింటన్, షూటింగ్ బాల్, యోగా, షటిల్, అథ్లెటిక్స్, వాలీబాల్, ఇలా ఒలింపిక్స్‌లో ఉన్న అన్ని క్రీడాంశాల్లోనూ ప్రతిభ కనబరుస్తున్నారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న జిల్లారులో క్రీడాకారులను వెన్నంటి ఉండేందుకు ఒక సంస్థను ఏర్పాటు చేశారు. అదే సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్. ఇందులో పలువురు క్రీడలతో సంబంధం ఉన్నవారే ఉన్నారు. జిల్లా నలుమూలల ఎక్కడ క్రీడాకారులు ఉన్నా.. వారిని గుర్తించి ప్రోత్సహించడమే ఈ సంస్థ ముఖ్య లక్ష్యం.

ఆర్థిక అండదండలు..

రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న తర్వాత.. జాతీయ స్థాయిలో నిలదొక్కుకోవడం కష్టంతో కూడుకున్న పని. దాని కోసం ప్రత్యేక శిక్షణ, పరికరాలు, పౌష్టికాహారం అవసరం. ప్రయాణ ఖర్చులు, ఇతర అవసరాలు ఉంటాయి. ఆర్థికంగా వెనకబడిన చాలా మంది క్రీడాకారులు ముందుకు వెళ్లలేరు. అలాంటి వారు జిల్లాలో ఎక్కడ ఉన్నా సరే.. ఆదుకుంటుంది. జాతీయ స్థాయి పోటీలకు కావాల్సిన ఖర్చు, పరికరాలు స్వయంగా సంస్థ భరిస్తుంది.

తొలుత బ్యాడ్మింటన్‌లోనే..

తొలుత బ్యాడ్మింటన్‌లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన క్రీడాకారులను గుర్తించి వారికి ఆర్థిక సాయం చేసేవారు. తరువాత గుర్తింపు ఉన్న అన్ని క్రీడాంశాల్లో ప్రతిభ చూపినవారిని ఆదుకుంటున్నారు.

● 2010లో స్థాపించిన ఈ సంస్థ.. తొలి సంవత్సరంలో 70 మంది క్రీడాకారులను గుర్తించి వారికి ఆర్థిక సాయం, మెమెంటోలు అందించారు. ● 2011లో 100 మందికి అందించారు. ● 2012లో 150 మందికి అందించారు. ప్రతిఒక్కరికి ఏదోఒక సాయం అందిస్తూవస్తున్నారు ● ఇలా ప్రతి సంవత్సరం క్రీడాకారుల సంఖ్య పెరుగుతూ నేడు 250కిపైగా చేరింది. ● రాష్ట్ర స్థాయిలో రూ. వేయి, జాతీయ స్థాయి రూ. 2,500, అంతర్జాతీయ స్థాయి రూ. 3,000లు ఆర్థికసాయం, మెమెంటోలు,ధ్రువీకరణ పత్రాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు.



క్రీడాకారులకు అవార్డులు అందజేస్తున్న సంస్థ సభ్యులు..



సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ..

ఎంపిక ఇలా..!

ప్రతి ఏడాది హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దీంతో వీరు కూడా ఇదే రోజు క్రీడాకారులకు సన్మానించాలని నిర్ణయించుకున్నారు. వారం రోజు ముందుగా జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న వారు అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేస్తారు. ఏసీ క్రీడామైదానంలో దీని కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. క్రీడాకారులు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. దాంతో పాటు సంస్థ తరుపున కొందరు క్రీడాకారులను గుర్తిస్తారు. ఇలా ప్రతి సారి ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపడతారు. ఈ సారి క్రీడాకారులతో పాటు శిక్షకులను కూడా సన్మానించనున్నారు.



జిల్లాకు చెందిన రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

సమష్టి ఆలోచనల ప్రతిరూపమే ఈ సంస్థ
ముక్కాల ద్వారకానాథ్, సంస్థ వ్యవస్థాపకుడు



క్రీడాకారుల కష్టాలు తోటి క్రీడాకారులకే తెలుసు. అందుకే ఈ సంస్థను స్థాపించాం. అందరి ఆలోచనలను, సూచనలతోనే దీన్ని ఏర్పాటు చేశాం. ఈ సేవలో ఉన్న అనుభూతి దేనిలో లేదు. నేటికి కూడా జిల్లాలో క్రీడాకారులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. వారిలో కొంతమందినైనా ఆదుకోవడమే మా సంస్థ లక్ష్యం. ఈ కార్యక్రమం నిరంతరంగా, నిర్విరామంగా కొనసాగిస్తాం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లా పేరు నిలబెట్టాలని కోరుకుంటున్నా..

యువ క్రీడాకారులకు ప్రోత్సాహం
- వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి

ఆర్థిక స్థోమత లేని యువ క్రీడాకారులు ఎంతో మంది క్రీడలను వదులుకుంటున్నారు.



కనీసం చదువులు కొనసాగించ లేని దుస్థితిలో ఉన్నారు. వారిని ప్రోత్సహించేందుకే ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. ఇప్పటికీ ఎంతో మందికి సంస్థ తరుపున ఆదుకున్నాం. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా చేశాం. భవిష్యత్తులో మరింతమందికి ఆదుకోవాలని నిర్ణయించాం.

సన్మానం.. వారికిచ్చే గౌరవం!
మద్దిపాటి ప్రసాద్, సభ్యులు



జిల్లా పేరును నిలబెట్టిన క్రీడాకారులను సన్మానించడమే వారికిచ్చిన పెద్దగౌరవం. చాలా మంది అవార్డుల కోసం దరఖాస్తు చేస్తుంటారు. ఇందులో కొందరినే ఎంపిక చేసినా ..మిగిలినవారినీ మా సంస్థ తరుపున సాయమందిస్తున్నాం. ఈ సారి శిక్షకులు కూడా గౌరవిస్తున్నాం. వారి కృషితోనే క్రీడాకారులు ముందుకు వెళ్లగలుగుతున్నారు.

మహిళలకు అండగా.. సఖీ!

సమాజంలో నానాటికి మహిళలు, యువతలు, బాలికలు ఎన్నో విధాలుగా వేధింపులకు గురవుతున్నారు. తమలోని బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక మానసిక క్షోభను అనుభవిస్తుంటారు. జరిగిన అన్యాయం బయటికి తెలిస్తే సభ్య సమాజం హేళనగా చూస్తుందని మనస్సులో కుమిలి పోతుంటారు. పలు హింసాత్మక చర్యలకు గురవుతున్న మహిళలకు న్యాయం చేసేందుకు సఖీ(వన్‌స్టాప్ సెంటర్) కేంద్రాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం ఉన్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- పెరిగిపోతున్న హింసాత్మక ఘటనలు
- మనో వేదనను చెప్పుకొనేందుకు వేదిక
- వన్ స్టాప్ సెంటర్ ద్వారా పరిష్కారం
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు

న్యూస్‌టుడే, నెల్లూరు(వైద్యం)

ఆధునిక సమాజంలో పాశ్చాత్య పోకడలు వెర్రితలలు వేస్తున్నాయి. మహిళలపై రోజురోజుకి అకృత్యాలు పడగ విప్పుతున్నాయి. బాలికల నుంచి యుక్త వయస్సు దాటిన ప్రతీ యువతి, మహిళలు ఏదో ఒక మూల హింస, వేధింపులకు గురవుతున్నారు. నోరు తెరచి బయటకు చెప్పుకోలేక ఎంతో మంది లోలోపలే వేదనను దాచుకొని.. క్షణ క్షణం నరకం అనుభవిస్తున్నారు. తమలోని బాధను ఎవరు తీరుస్తారు.. ఎవరికి చెప్పుకోవాలో తెలియక మరణ శాసనం రాస్తున్న ఘటనలు ఎన్నో నిత్యం వెలుగులోకి వస్తున్నాయి. ఒంటరి పోరాటం చేయలేక ఎంతో మంది అబలలు అగాయిత్యాలు చేసుకుంటున్నారు. ఇలాంటి వారి రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఓ చక్కటి ఆలోచనను కార్యరూపంలోకి తీసుకొచ్చింది. కేవలం మహిళలు, బాలికలు, యువతుల కోసం సఖీ పేరుతో వన్‌స్టాప్ సెంటర్ ద్వారా వేదికను సిద్ధం చేసింది. నెల్లూరు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత రెండు నెలల నుంచి సఖీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి.. మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.



సఖీ కేంద్రం కౌన్సెలింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి,

ఐసీడీఎస్ ద్వారా నిర్వహణ..

కేంద్ర ప్రభుత్వం ద్వారా దేశం అంతటా సఖీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి జిల్లాలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా జిల్లాలో జూన్ నెల నుంచి ప్రభుత్వసర్వజన ఆసుపత్రిలో సెంటర్ కొనసాగుతోంది. ఐసీడీఎస్ ద్వారా ప్రత్యేకంగా 17 మంది సిబ్బందిని నియమించారు. వీరందరూ.. తమకు కేటాయించిన విధుల వారీగా కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. గత రెండు నెలలుగా 4 కేసులు వచ్చాయి. చాలా మందికి దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన లేదు. మహిళలు ఇంటా, బయట, కార్యాలయాల్లోనూ..ఎక్కడైనా వేధింపులకు గురైతే.. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న సఖీ కేంద్రంలో సంప్రదించవచ్చు. ఇంకా.. టోల్ ఫ్రీ నంబర్ 181కు కాల్ చేయవచ్చు.



పెద్దాసుపత్రిలో ఏర్పాటు చేసిన సఖీ కేంద్రం

మహిళలు ఎదుర్కొనే పలు సమస్యలు

నిత్యం సగటు మహిళలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. హింసించడం, లైంగిక వేధింపులు, గృహహింస, మహిళల అక్రమ రవాణా, గౌరవ సంబంధిత నేరాలు, యాసిడ్ దాడులు ఇలా ఎన్నో సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో వాళ్లు మానసికంగా కుంగిపోతుంటారు. ఈ తరుణంలో అటువంటి వారంతా ఈ కేంద్రంలో నిరభ్యంతరంగా సంప్రదించవచ్చు. ఇక్కడ సమస్యలపై వచ్చిన మహిళలకు ప్రాథమికంగా కౌన్సెలింగ్ చేస్తారు. అవసరమైతే కోర్టు ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తారు. మహిళల సమస్యలను తెలుసుకొని వారికి అవసరమైన విధంగా వైద్య సహాయం, చట్ట పరమైన తోడ్పాటు, సైకాలజిస్టు సాయం, తమ పర్యవేక్షణలో వసతి సదుపాయాలను కల్పిస్తారు.

ఆ ఇల్లు.. ఓ హరితాలయం!

ఇంటి ఆవరణలో 100కు పైగా రకాల మొక్కలు, చెట్లు
పచ్చదనాన్ని పరిరక్షిస్తున్న నారాయణ్



పచ్చదనంతో నిండిన నారాయణ్ ఇల్లు

ఆ ఇంటి ఆవరణలోకి అడుగు పెట్టగానే చల్లని వాతావరణం, పచ్చని పండ్ల చెట్లు, సువాసనలు వెదజల్లుతూ పూల మొక్కలు, ఆరోగ్యానికి మేలు చేసే ఔషధ మొక్కలు, అలంకరణకు వివిధ రకాల క్రోటాన్ ఎన్నో మొక్కలు స్వాగతం పలుకుతాయి. అక్కడి వాతావరణం నుంచి రావాలంటే మనసు ఒప్పుకోదు. తరతరాలుగా తమ పెద్దలు నుంచి వస్తున్న ఆసక్తిని కొనసాగిస్తూ రకరకాల మొక్కలను పెంచుతూ తన ఇంటినే హరితాలయంగా మార్చుకున్నారు కాంచిపురం సంజీవి నారాయణ్. వాతావరణ సమతుల్యానికి పచ్చదనం పరిరక్షణ ఎంతైనా అవసరమని చాటుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

నెల్లూరు నగరం పప్పులవీధి లక్ష్మీపురానికి చెందిన కాంచిపురం సంజీవి నారాయణ్ ఉన్నతమైన చదువులను అభ్యసించారు. వృత్తిపరంగా కొంత కాలం న్యాయవాద వృత్తిని నిర్వహించారు. భార్య మణిమేఘలై. వీరికి ఇద్దరు సంతానం.. ప్రస్తుతం వారు చెన్నైలో యంత్ర విద్యను అభ్యసిస్తున్నారు. సంజీవి నారాయణ్‌కు తన తండ్రి, తాతల నుంచి వారసత్వంగా వస్తున్న మొక్కలు పెంచడం అంటే ఎంతో ఇష్టం. ఆ ఆసక్తితోనే దేశ విదేశాల్లో దొరికే మొక్కలను సైతం సేకరించారు. ఇంటి ఆవరణలో ఎంతో శ్రద్ధతో వాటిని పెంచుతున్నారు. ఇంటి అలంకరణకు ఉపయోగపడే క్రోటాన్స్, కెలాడియా, ముషండా, డైఫెన్‌బేకియా, పాం తదితర రకాలతో పాటుగా 5రకాల మల్లెలు, కాగడాలు, సింహాచలం సంపంగి, కనకాంబరాలు, రోజాతో పాటు పలురకాల పూల మొక్కలు ఉన్నాయి. అన్నింటికి మించి ఔషధగుణాలు కలిగిన మొక్కలు సరస్వతి, నాలుగు రకాల తులసీ, ఇన్సూలిన్‌ప్లాంట్, వావిళ్లాకు, పులిచింతాకు, పునగంటి ఆకు, కలబంద, ఉసిరి తదితరాలున్నాయి. ఎడారిల్లో మాత్రమే చూడగలిగే పలు రకాల మొక్కలు వీటితో పాటు లిల్లీస్, తమలపాకుల పందిళ్లు, మునగ చెట్లు, దాసాని, కరివేపాకు, అవిసా-మునగా కలిసిన చెట్టు, అరటి, మామిడి, జామ, దానిమ్మ ఇలా చెప్పుకుంటు పోతే 100కుపైగా రకాల మొక్కలు, చెట్లు ఆయన ఇంటి ఆవరణలో దర్శనమిస్తాయి. మొక్కల పెంచడమే కాకుండా వాటిల్లో ఉండే ఔషధగుణాలు గురించి తెలుసుకోవడం ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చినప్పుడు ఏఏ మొక్క ఏ వ్యాధిని నివారించేందుకు ఉపయోగపడుతుందో తన దగ్గరకు వచ్చేవారికి తెలియజేస్తుంటారు.



క్రోటాన్ మొక్కలు

స్వయంగా ఎరువుల తయారీ

మొక్కలకు అవసరమైన ఎరువులను స్వయంగా ఆయనే తయారుచేసుకుంటారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నీళ్లు పట్టే సమయంలో మొక్కలు, చెట్ల పాదుల వద్ద ఎండిన, వాడి పడిపోయిన ఆకులను, గడ్డిని తీసి వాటిని పాతర వేసి ఎరువులను తయారు చేసి తద్వారా మొక్కలు, చెట్లకు వినియోగిస్తారు. అంతే కాకుండా మొక్కలకు అంటుకట్టడం తద్వారా వచ్చే మొక్కలను అడిగిన వారికి ఉచితంగా అందజేస్తూ పచ్చదనం అభివృద్ధికి తోడ్పడుతుంటారు.



ఔషధ, వివిధ పూలమొక్కలు



గరికి నుంచి అన్నీ ఉపయోగపడేవే
కాంచిపురం సంజీవి నారాయణ్



సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే మొక్కల పెంపకం ఓ బాధ్యతగా భావించాలి.. చెట్లతోనే మానవ మనుగడ ఆధారపడి ఉంది. మనం తినే దాదాపుగా అన్ని పదార్థాలు మొక్కలు, చెట్ల నుంచే వస్తాయి. మనకేదైన అనారోగ్యం చేస్తే దానిని నివారించే మార్గాలు మన పరసరాలలో అనేక మొక్కల్లో ఉంటుంది. ఎందుకూ పనికిరాదని అనుకునే గడ్డి నుంచి నిత్యం మనకు తారసపడే అనేక మొక్కలు ఎంతో ఉపయోగపడేవే. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను పెంచడం. ఇల్లు చిన్నదైన అందులో పచ్చదనం ఉండేలా చూసుకుంటే ఆరోగ్యంగా జీవిస్తాం..



ఎడారిలో పెరిగే మొక్క



కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది

– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న




ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1 ______



2 ______

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దేవరు?

a



b




c



ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!

కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.



మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: **పార్థు**



మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

- మేం ఎక్కడ తయారయ్యామన్నది దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!



టీచర్: రాముా! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!

టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: ఒకే ప్రశ్న: 5.62 గ్రాములు

చిలిపి ప్రశ్న: 'ద్ర',

చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి

అది ఎవరు: a

సుడోకు

ఓనమాలు నేర్పని నిర్లక్ష్యం!



దుత్తలూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో వరండాలోనే చదువులు

- ఉనికి ప్రశ్నార్థకం ● లోపిస్తున్న జవాబుదారీతనం
- శిక్షణకు దూరం..బాధ్యతలు తెలియక అయోమయం
- జిల్లాలో ఉత్సవ విగ్రహాల్లా పాఠశాల యాజమాన్య కమిటీలు

● దుత్తలూరు మండలం నందిపాడు లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు కావలసినన్ని గదులు లేకపోవడంతో డార్మెంటరీ గదిలోనే నిద్రపోతున్నారు. తరగతి గదులతో పాటు మిగిలిన గదులు కూడా వర్షం పడితే ఉరుస్తుండటంతో విద్యార్థినులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో గదులు మంజూరైనా మధ్యలోనే నిర్మాణాలు నిలిచిపోయాయి.

● మర్రిపాడు మండలం ఇస్కపల్లి ప్రాథమిక పాఠశాల, బూదవాడ ప్రాథమికోన్నత పాఠశాలల్లో నీటి సమస్య ఉండటంతో విద్యార్థులు అనేక కష్టాలు పడుతున్నారు. నీటి కోసం వారు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. మధ్యాహ్నం భోజన సమయంలో, పాఠశాల విరామ సమయాల్లో ఇళ్ల నుంచి నీటిని సీసాల్లో తెచ్చుకుని తాగుతున్నారు.

● మండలకేంద్రమైన కలిగిరి ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల సమస్య అధికంగా ఉంది. బాలురకు ఆ పాఠశాలలో అసలు మరుగుదొడ్లు లేవు. గతంలో నిర్మించినవి పగిలిపోయి నిరుపయోగంగా మారాయి. బాలికల మరుగుదొడ్లకు కూడా సక్రమంగా నీటి వసతి లేదు. 470 మంది విద్యార్థులకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

చాలా మందికి అవగాహన లేదు

సీహెచ్‌వీ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు, ఇడిమేపల్లి



ఎస్ఎంసీ ఛైర్మన్‌లు చాలా మందికి బాధ్యతలపై అవగాహన లేదు. ప్రభుత్వం వారికి శిక్షణ ఇచ్చినా వారు వెళ్లకపోవటంతో ఆశించిన స్థాయిలో లక్ష్యం చేరటం లేదు. దీనికి తోడు కమిటీల సమావేశం, ఎస్ఎంసీ ఛైర్మన్‌ల పనితీరుపై అధికారుల పర్యవేక్షణ కూడా కొరవడింది. అందరికీ తప్పని సరిగా బాధ్యతలు తెలియజేసేలా శిక్షణ ఇచ్చి, అధికారుల పర్యవేక్షిస్తే పాఠశాలల అభివృద్ధితోపాటు ఆశించిన మేర లక్ష్యాలను చేరవచ్చు.



ఎక్కడి సమస్యలు అక్కడే

రమేష్ , ఎస్ఎంసీ ఛైర్మన్, మనుబోలు

పాఠశాలల్లో నెలవారీగా జరగాల్సిన సమావేశాలు సక్రమంగా జరగటం లేదు. అభివృద్ధి, పాఠశాలల్లో కావాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై చర్చించే అవకాశం లేకుండా పోయింది. మనుబోలు ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధ్వానపు క్రీడామైదానం , మరుగుదొడ్లు, అదనపు తరగతుల కొరత వంటి విషయాలపై అధికారులు స్పందించాల్సి ఉంది.

ప్రజల భాగస్వామ్యం లేకుండా ఎందులోనూ పురోగతి ఉండదు. ఒకరికొకరు కలిసి పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, వాటి అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పాఠశాల యాజమాన్య కమిటీలు(ఎస్ఎంసీలు)లను ఏర్పాటు చేసింది. గత ఏడాది వీటిని ఏర్పాటు చేసినా ఇప్పటివరకు కేవలం ఉత్సవ కమిటీలుగానే మిగిలిపోయాయి.

న్యూస్‌టుడే, దుత్తలూరు, కలిగిరి

ఇప్పటివరకు ఎలాంటి శిక్షణ ఇవ్వకపోవడంతో తమ బాధ్యతలేమిటో తెలియక పాఠశాల యాజమాన్య కమిటీలు నామమాత్రంగా మిగిలాయి. ఫలితంగా ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది. విద్యార్థుల తల్లి దండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉపాధ్యాయులు ఇలా అందరూ కలిసి సర్వశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ) ద్వారా పాఠశాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత ఉంది. పాఠశాలల పనితీరు, అభివృద్ధి విద్యనందించేందుకు పాఠశాల తనిఖీలు చాలా అవసరం. అంతేకాకుండా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి విద్యాశాఖ అధికారులతో కలిసి ఎస్ఎంసీలు కృషి చేయాల్సి ఉంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, బాలల హక్కులను పరిరక్షించడానికి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, పాఠశాలల తనిఖీలు చేయడానికి ఈ కమిటీలు ఎంతో కీలకం. అధికారుల నిర్లక్ష్యం, పనిచేయని యాజమాన్య కమిటీలతో పాఠశాలల తనిఖీ అనేది లేకుండా పోయింది.



దుత్తలూరు మండలం నందిపాడు కస్తూర్బా విద్యాలయంలో నిలిచిన అదనపు తరగతి గదుల నిర్మాణం

జిల్లాలోని పాఠశాలల ఇలా...

ప్రాథమిక పాఠశాలలు	: 2,648
ప్రాథమికోన్నత పాఠశాలలు	: 396
ఉన్నత పాఠశాలలు	: 390
ఎయిడెడ్ పాఠశాలలు	: 114
మొత్తం ఎస్ఎంసీ కమిటీలు	: 3,565
కమిటీల్లోని సభ్యులు	: 53,169

గతేడాది కమిటీల నియామకం

పాఠశాలల అభివృద్ధిలో భాగంగా గత ఏడాది ఆగస్టులో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం యాజమాన్య కమిటీలను నియమించింది. కమిటీలను నియమించిన ఆరు నెలల్లోగా వారికి బాధ్యతలు, పాఠశాలల్లో పాత్ర, చేయాల్సిన పనులపై ఎస్ఎస్ఏ అధికారులు మండలాలవారీగా శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ఏడాది ముగిసినా వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వకపోవడంతో వారు నామమాత్రంగా మారారు. తమ బాధ్యతలేమిటో, తాము చేయాల్సిన పనులు ఏమిటో తెలియక ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నామని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చేస్తున్నదిదీ

● జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు గత ఏడాది ఆగస్టులో ఏర్పాటయ్యాయి. ప్రతి తరగతి నుంచి ముగ్గురు పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులను సభ్యులుగా ఎన్నుకున్నారు. ● ప్రాథమిక పాఠశాలల్లో 15 మందితో, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 21 మంది, ఉన్నత పాఠశాలల్లో తొమ్మిది మందితో కమిటీలను ఎన్నుకున్నారు. ● గ్రామ పంచాయతీ సర్పంచి, మున్సిపల్ ఛైర్మెన్, మేయర్ తమ విచక్షణ మేరకు పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల్లో పాల్గొనాల్సి ఉండగా ఎక్కడా కూడా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్న దాఖలాల్లేవు.

సర్వశిక్ష అభియాన్ ద్వారా కమిటీలకు శిక్షణ : మువ్వా రామలింగం

జిల్లాలో ఏర్పాటుచేసిన పాఠశాల యాజమాన్య కమిటీలకు సర్వశిక్ష అభియాన్ ద్వారా శిక్షణ ఇచ్చాం. పాఠశాలల్లో ఏర్పాటైన కమిటీలు తప్పనిసరిగా ప్రతి నెలా సమావేశమై ఆయా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై ఉపాధ్యాయులతో కలిసి చర్చించి పరిష్కరించేలా కృషి చేయాలి. ప్రతి నెలా విధిగా కమిటీలు సమావేశం అయి విద్యార్థుల స్థితిగతులపై కూడా చర్చించాలి. జిల్లాలో ఎక్కడైనా సమావేశాలు నిర్వహించకుండా ఉంటే ఆయా పాఠశాలల కమిటీలకు సూచిస్తాం. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూడా విధిగా కమిటీ సమావేశాలు జరిగేలా దృష్టిపెట్టాలి.



శిథిలావస్థకు చేరుకొన్న భవనం...

భవనంపై మొక్కలు..

పోలీసులకే భయం..భయం..

అనుక్షణం ప్రజలను కాపాడే పోలీసులే భయం భయంగా కాలం వెళ్లదీస్తున్న దుస్థితి..ఎప్పుడు ఏ పెచ్చు ఊడుతుందో.. ఎవరు గాయపడతారో.. ఇదీ గూడూరు పట్టణంలోని పోలీసు గృహ సముదాయంలో నివాసం ఉంటున్న పోలీసు కుటుంబాల పరిస్థితి.. గృహ సముదాయంలో మొత్తం 36 నివాసాలు ఉండగా భవనాలు శిథిలావస్థకు చేరుకోవటంతో ప్రస్తుతం 12 కుటుంబాలు మాత్రమే కాలం వెళ్లదీస్తున్నాయి..ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఉన్న నివాసాలనైనా మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

– ఈనాడు, నెల్లూరు.., న్యూస్‌టుడే, గూడూరు పట్టణం..



శ్లాబు పెచ్చులూడి ప్రమాదకరంగా ఉందంటూ తెల్పుతున్న వృద్ధురాలు

కిటికీల వద్ద అదే పరిస్థితి



ట్యాంకు వద్ద నీరు లీకవటంతో పటుత్వం కోల్పోతున్న భవనం..

హోరాహోరీగా అథ్లెటిక్స్ పోటీలు



విద్యార్థుల పరుగు పందెం

కృష్ణాపురం (మర్రిపాడు), న్యూస్‌టుడే: మర్రిపాడు మండలం జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం నుంచి జరుగుతున్న దక్షిణ భారత రాష్ట్రాల అథ్లెటిక్స్ పోటీల్లో 72 నవోదయ విద్యాలయాలకు సంబంధించి 471 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు ప్రధానాచార్యులు ఎన్‌పీ రాజన్ తెలిపారు. విద్యార్థులను క్లస్టర్ల వారీగా విభజించి పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండోరోజు ఆదివారం క్లస్టర్ల వారీగా పాయింట్లను అందచేశారు. సోమవారం ఫైనల్ పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రథమస్థానంలో బళ్లారి విద్యాలయం విద్యార్థులు నిలిచారు. సోమవారం జరిగే ఫైనల్ పోటీలలో అసలు విజేత ఎవరో తేలనుంది. ఈ కార్యక్రమంలో నవోదయ అధ్యాపకులు ఇతర రాష్ట్రాల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లస్టర్	పాయింట్లు	స్థానం
1. బళ్లారి	91	ప్రథమ
2. పుదేచ్చేరి	73	ద్వితీయ
3. షిమోగా	69	తృతీయ
4. కొట్టాయం	67	నాలుగోస్థానం
5. కోసరగోడ్	61	ఐదోస్థానం
6. ఆదిలాబాద్	57	ఆరోస్థానం
7. పశ్చిమగోదావరి	31	ఏడోస్థానం
8. మైసూరు	24	ఎనిమిదోస్థానం



హైజంప్ చేస్తున్న బాలిక



గుంతలో క్యాట్‌ఫిష్‌లను పూడ్చుతున్న దృశ్యం

క్యాట్‌ఫిష్‌ల పూడ్చివేత

తడ, న్యూస్‌టుడే: తడలో పోలీసులు పట్టుకున్న 990 కిలోల క్యాట్‌ఫిష్‌లను ఆదివారం గుంత తవ్వి అందులో పాతిపెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నెల్లూరు నుంచి మధురైకు వాహనంలో తరలిస్తున్న చేపలను తడ పోలీసులు గుర్తించి శనివారం సీజ్ చేసిన విషయం తెలిసిందే. పట్టుకున్న చేపలను తడ వీఆర్వో రాధాకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గుంత తవ్వించి అందులో వాటిని పూడ్చిపెట్టారు. పలు చేపలు అప్పటికే మృతి చెందాయి. చేపలను చూసేందుకు యువకులు పెద్దఎత్తున డంపింగ్ యార్డు వద్దకు చేరుకున్నారు.

వాల్‌పోస్టర్లను అంటిస్తే చర్యలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్, స్వచ్ఛ నెల్లూరు కార్యక్రమంలో భాగంగా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు కమిషనర్ ఢిల్లీరావు తెలిపారు. రైల్వేఫీడర్స్‌రోడ్డులోని గోడలకు వేస్తున్న పెయింటింగ్ పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని గోడలను నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో అందంగా పెయింటింగ్‌తో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలతో పాటు దేశనాయకుల చిత్రాలను వేయిస్తున్నామన్నారు. గోడలపై ఎవరైనా వాల్‌పోస్టర్లను అంటించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



గోడలపై పెయింటింగ్‌లను పరిశీలిస్తున్న కమిషనర్ ఢిల్లీరావు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్. వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – బనానా చీజ్ పొర్రిడ్జ్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – గ్రీన్ స్మూతీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – షెజ్వాన్ టోఫు పరోటా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - ఆపిల్ స్వీట్ బూందీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - అవకాడో ఓట్స్ ఛాట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)** – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - పైనాపిల్ రసం, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, **మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్** – చిల్లి గార్లిక్ పొటాటోస్, **మ.2.30: చోటా షెఫ్** – ఎగ్ సలాడ్, **మ.3.30: అతిథి** – మీ ఇంటింటి నేస్తం, **మ.5.15: స్నాక్స్** - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO — **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావొలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

రసాయనిక పురుగు మందులు వాడకుండా సస్యరక్షణ

సేంద్రియ ఎరువులను వాడుతూ రైతుకు అందుబాటులో ఉన్న సహజ సస్యరక్షణ పద్ధతులను కూడా పాటిస్తేనే సేంద్రియ సాగులో సరైన దిగుబడులు సాధించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తెలియజేశారు.

వేసవి దుక్కులు: వేసవిలో పొలాన్ని లోతుగా దున్నడం ద్వారా నేలలో వృద్ధి చెందే పురుగుల పెరుగుదలను కొంతవరకు నిరోధించవచ్చు. నిద్రావస్థలో ఉన్న పురుగును బయటపడేలా చేయడం ద్వారా పిట్టలకు ఆహారమయ్యేలా చేయవచ్చు. నేల భౌతిక పరిస్థితులను మార్చడం ద్వారా పంట దిగుబడిని అధికం చేయవచ్చు.

అంతరపంటలు: ఒకే పొలంలో రెండు లేదా మూడు పంటలను పండించడం ద్వారా ఏదేని కారణాల వల్ల ఒక పంట దిగుబడిలో రైతు పొందిన నష్టాన్ని రెండవ పంటలో తగ్గించుకోవచ్చు. జొన్న, కంది అంతరపంటలుగా సాగు చేసుకోవడం ద్వారా జొన్న పంట వెన్ను తొడిగే దశలో పక్షులను ఆకర్శిస్తుంది.

ఎర పంటలు: ముఖ్యమైన పంటకు దగ్గర లోనే పురుగులను ఆకట్టుకోవడానికి బంతి మొక్కలను ఎర పంటగా వేయడం ద్వారా కందిని ఆశించే శనగపచ్చ పురుగును అరికట్టవచ్చు. పురుగును ఆకర్షించడానికి బంతి పూల పంట ఉపయోగపడుతుంది.



చేనులో ఆమర్చిన పంగల కర్రలు

పంగల కర్రల ఏర్పాటు: పురుగులను తిని నాశనం చేయడంలో పక్షులను ముందుగా మనం చెప్పుకోవాలి. ఎకరాకు పది చొప్పున పక్షులు కూర్చునేందుకు పంగల కర్రలను నాటడం ద్వారా శనగపచ్చ పురుగు లార్వాలను తినేలా చేయవచ్చు. కొయ్య దుంగ కాని పంగల కొయ్యకు మట్టి పాత్రను కట్టి, నీటితో నింపి జొన్న గింజలు కలిపి పక్షులను ఆకట్టుకోవచ్చు.

పశువుల పేడ, మూత్రం వాడకం: పశువుల పేడ, మూత్రం మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా కొంత వరకు పురుగుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఈ మిశ్రమం చల్లినప్పుడు గుడ్లు పెట్టడానికి పురుగులు ఇష్టపడవు. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా పురుగు పెరుగుదలను అరికట్టడం మాత్రమే కాకుండా నేలను సారవంతం చేసి పైరు ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ఆశించిన ఫలితాలు రావాలంటే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లాలి.

మిరప, వెల్లుల్లి మిశ్రమం వాడకం: మూడు లేదా నాలుగు కిలోల పచ్చి మిరపకాయలను బాగా దంచి 8 లీటర్ల నీళ్లలో కలపాలి. బాగా దంచిన 400-750 గ్రా. ఎల్లిగడ్డలను, 150-200 మి.లీ. కిరోసిన్‌లో వేసి కలపాలి. ఈ రెండింటిని ఒక రాత్రంతా నానబెట్టాలి. ఈ రెండింటిని కలిపిన మిశ్రమాన్ని కర్రతో కలిపి పల్చటి గుడ్డతో వడగట్టాలి. 50-100 గ్రాముల సబ్బు పొడిని మిరప, ఎల్లిగడ్డల ద్రావణంతో కలిపి సిద్ధం చేసుకోవాలి. దీనిని 50-80 లీటర్ల నీటితో కలిపి ఒక ఎకరా పంటపై చల్లడానికి వాడుకోవచ్చు.

–న్యూస్‌టుడే, పొదిలి

అపరాలలో పల్లాకు తెగులు నివారణ

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్ల దోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుందని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.చిట్టిబాబు, డాక్టర్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు.

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్ల దోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు.



పల్లాకు తెగులు సోకిన పైరు

పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

అంతుచిక్కని వ్యాధి.. ఆందోళనలో ప్రజలు

నాలుగేళ్లుగా కరవు నెలకొన్న జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారింది. తరచూ వర్షాలు కురుస్తున్నాయి. ముందస్తుగా చినుకులు పడుతున్నాయి. దీంతో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. దోమలు ఉద్ధృతమవుతున్నాయి. ప్రజలకు రాత్రిళ్లు కంటిమీద కునుకులేకుండాపోతోంది. దీంతో గ్రామాల్లో వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పటికే డెంగీ, విషజ్వరాలతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. మరోవైపు దగదర్తి మండలంలోని పలు గ్రామాల్లో అంతుచిక్కని వ్యాధితో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వంటిపై గడ్డలు ఏర్పడి జ్వరంతో మంచానికే పరిమితమవుతున్నారు.

మనుబోలుపాడు(దగదర్తి), న్యూస్‌టుడే: మండలంలోని మనుబోలుపాడులో అంతుచిక్కని వ్యాధితో ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పటికే 30 మందికి పైగా గ్రామస్థులు ఈ వ్యాధి బారినపడ్డారు. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతోంది. పొరుగు గ్రామాలయిన సిద్ధారెడ్డిపాళెం, మారెళ్లపాడు, కాట్రాయపాడు, మర్రిపాడు గ్రామాల్లో ఈ వ్యాధి లక్షణాలు కనిపించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈవిషయం తెలిసి గ్రామంలో డీఎంహెచ్‌ఓ వరసుందరం, జిల్లా క్షయ నివారణ అధికారి వెంకటప్రసాద్ పర్యటించి రోగులను పరీక్షించారు.

ఎలా మొదలైందంటే..

మనుబోలుపాడులోని శ్రీహరి, శివారెడ్డి అనే ఇద్దరికి మొదట ఈ వ్యాధి లక్షణాలు బయటపడినట్లు గ్రామస్థులు తెలిపారు. ముందు గొంతు భాగంలో నాలుగైదు చిన్న బిళ్లలు ఏర్పడుతున్నాయి. కొద్ది రోజుల తరువాత గడ్డగా ఏర్పడినట్లు చెబుతున్నారు. తరువాత విపరీతమైన జ్వరం వస్తోంది. ఇప్పటికే 30 మందికి పైగా సోకినట్లు చెప్పారు. గ్రామంలో 40 రోజుల క్రితం ఈ వ్యాధి లక్షణాలు కనిపించినట్లు చెప్పారు. వ్యాధి సోకిన కొందరు చెన్నై, బెంగుళూరు, నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సకు వెళ్లారు. పరీక్షలు చేసిన వైద్యులు వ్యాధి ఏమిటో చెప్పకుండా మందులు రాసి ఇచ్చారు. గడ్డకు ఒకరికి శస్త్రచికిత్స చేసినా మాత్రం తగ్గలేదని బాధితులు తెలిపారు. విపరీతమైన జ్వరంతో నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. ఈ వ్యాధి ఏకంగా మూడు గ్రామాల పరిధిలో విస్తరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



మెడ భాగంలో ఏర్పడిన గడ్డ

వైద్యుల పరీక్ష

మనుబోలుపాడులో వ్యాధి విషయం తెలుసుకున్న డీఎంహెచ్‌ఓ వరసుందరం , జిల్లా క్షయనివారణ అధికారి వెంకటప్రసాద్ వ్యాధిగ్రస్థులను పరీక్షించారు. గ్రామంలో 12 మందిని పరీక్షించి సర్వైకల్ లింఫోడినైటిస్ వ్యాధి అని ప్రాథమికంగా గుర్తించారు. అంటే టీబీ ఇతర శరీర భాగాలకు రావడమని వారు చెబుతున్నారు. పాలను మరగ కాచకుండా తాగడం, తక్కువ వ్యాధి నిరోధక శక్తి ఉన్న వారిలో ఈ వ్యాధి లక్షణాలు ఎక్కువగా ఉన్నట్లుగా చెప్పారు. పశువులలో వ్యాధులున్నా కూడా వాటి పాలను తాగిన వారికి ఈ వ్యాధులు వస్తాయని చెబుతున్నారు. ఇందుకు మనుబోలుపాడులో డైరెక్ట్ అబ్జర్వేషన్ ట్రీట్‌మెంట్ (డాట్) సెంటర్ ఏర్పాటు చేసి రోగులకు ఆరు నెలల పాటు వైద్యం అందిస్తామని వైద్యాధికారులు తెలిపారు. టీబీ కిట్లు అంగన్‌వాడీ, ఆశాలకు అందించినట్లు చెప్పారు. వ్యాధిగ్రస్థుల నుంచి నమూనాలు సేకరించి పరీక్ష నిమిత్తం ఒంగోలులోని రిమ్స్ ఆస్పత్రికి పంపారు. ఫలితాలు వచ్చిన తరువాత వ్యాధికి కారణాలు చెబుతామని అంటున్నారు.

మనుబోలుపాడులో 30 మందికి పైగా బాధితులు

కాట్రాయపాడు, సిద్ధారెడ్డిపాలెం, మారెళ్లపాడు, మర్రిపాడులో వ్యాధి లక్షణాలు

గ్రామస్థుల భయం తొలగించాలి

రవీంద్రనాయుడు



వ్యాధి నిర్ధారణ చేసి ప్రజల సందేహాలను అధికారులు తీర్చాలి. వ్యాధి తగ్గక పోవడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. వ్యాధికి గల కారణాలను తెలియజేస్తే అప్రమత్తంగా ఉంటాం. అధికారులు గ్రామ ప్రజల ఆందోళన తగ్గేలా చర్యలు తీసుకోవాలి.

వ్యాధితో ఇబ్బందులు

అనిల్

నాకు 20 రోజుల క్రితం ఈ వ్యాధి వచ్చింది. తరువాత నా భార్యకు కూడా ఈ వ్యాధి సోకింది. విపరీతమైన జ్వరంతో బాధపడుతున్నాం. పనులకు వెళ్లలేక పూట గడవడం కష్టంగా ఉంది. అధికారులు వ్యాధి నిర్ధారణ చేసి మందులు అందించి వ్యాధిని తగ్గించేలా చూడాలి.

చర్యలు తీసుకుంటున్నాం

వరసుందరం, జిల్లా వైద్యాధికారి

మండలంలోని మనుబోలుపాడులో మూడు నెలలుగా గ్రామస్థులు గొంతు వద్ద గడ్డలతో బాధపడుతున్నారు. గ్రామస్థుల సమాచారంతో వ్యాధిగ్రస్థులను పరీక్షించి వారి వద్ద ఉన్న రిపోర్టుల ఆధారంగా టి.బి. గడ్డలుగా గుర్తించాం. వారిని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.వెంకటప్రసాద్ కూడా పరీక్షించారు. వీరికి ఆరు నెలల పాటు చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశాం. వీరి రక్త నమూనాలు సేకరించి పరీక్ష నిమిత్తం పంపాం. పాల నుంచి ఈ వ్యాధి విస్తరిస్తుందనే కారణంతో పశువుల పాలను సేకరించి వెటర్నిటీ అధికారులు పరీక్ష నిమిత్తం పంపనున్నారు. ఈ కార్యక్రమాలు సోమవారం నుంచి జరుగుతాయి. వ్యాధిపై ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. నివారణకు చర్యలు తీసుకుంటున్నాం.

వ్యక్తిపై కత్తులతో దాడి

వెంకటేశ్వరపురం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : వ్యక్తిపై కిరాతకంగా కత్తులతో దాడిచేసి పొడిచిన సంఘటన నెల్లూరు గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వరపురం మున్సిపల్ హైస్కూల్ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గున్నం ప్రతాప్(50)పై తన మేనమామ కుమారులు సహా ఆరుగురు వ్యక్తులు కత్తులతో దాడికి పాల్పడ్డారు. వీరి మధ్య కుటుంబపరమైన తగాదాలు ఉన్నాయి. తీవ్రంగా గాయపడిన ప్రతాప్‌ని నారాయణ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.





శవంతో ధర్నా చేస్తున్న పందుల పెంపకందారులు.. ఆందోళనకారులతో మాట్లాడుతున్న సీఐ రోశయ్య, ఎస్సై

పందులు పట్టుకెళ్లొద్దంటూ మృతదేహంతో ధర్నా

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలో పందులను నివారించవద్దని పెంపకందారులు వృద్ధురాలి మృతదేహంతో ధర్నా నిర్వహించారు. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి జరిగింది. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న ఒకటో పట్టణ సీఐ రోశయ్య, ఎస్సైలు అంకమ్మ, నాగరాజ్ వారిని వారించారు. పందులను తరలించే వాహనాన్ని పోలీసులు పంపించడంతో పెంపకదారులు వెళ్లిపోయారు. పట్టణంలోని కలుగోళమ్మపేటలో బీబ్‌జాన్ అనే వృద్ధురాలిపై పంది దాడిచేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనానికి దారితీసింది. రాష్ట్ర ప్రభుత్వం పందుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో పుర అధికారులు ఆగమేఘాలతో నివారణ చర్యలు చేపట్టారు. అయినా కొందరు మా ప్రాంతంలో పందులు ఉన్నాయంటూ ప్రభుత్వానికి వాట్సాప్, ఫేస్‌బుక్‌లో పంపిస్తున్నారు. దీంతో అధికారులు పక్క ప్రాంతాల నుంచి పందులు పట్టే వారిని తీసుకొచ్చి పట్టిస్తుండగా పెంపకందారులు అడ్డుకుంటున్నారు. పందుల పెంపకందారుల బంధువైన వృద్ధురాలు పెంచలమ్మ బుడంగుంట ఇందిరమ్మ కాలనీలో శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందగా పందులు నివారించడంతోనే తట్టుకోలేక ఆమె మృతిచెందిందని ఆమె మృతదేహంతో పందులు పట్టే వాహనానికి అడ్డుగా పెట్టి ధర్నా నిర్వహించారు. పుర అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పందులను కాల్చినా పర్వాలేదని, కానీ పక్క ప్రాంతాల వారిని తీసుకొచ్చి పట్టిస్తే ఒప్పుకునేదిలేదని తేల్చి చెప్పారు. దీంతో సీఐ రోశయ్య వారికి నచ్చజెప్పి అక్కడ నుంచి పంపించివేశారు.

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

నెల్లూరు (సంక్షేమం) , న్యూస్‌టుడే: 2004 సంవత్సరం నుంచి ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని యాదవ ఎంప్లాయిస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు పేర్కొన్నారు. నెల్లూరులోని ఆ సంఘ కార్యాలయంలో ఆదివారం ఆ సొసైటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ విజయవాడలో సెప్టెంబరు ఒకటో తేదీ ప్రభుత్వ ఉద్యోగులతో మిలీనియం మార్చ్ జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ పింఛను లేకపోవడం వల్ల ఉద్యోగుల్లో భద్రత కరవైందన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, డి. వెంకటేశ్వర్లు, జి.హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పోటెత్తిన తూపిలి తీరం

వందల సంఖ్యలో తరలివచ్చిన గణపతి విగ్రహాలు



వాకాడులో విశేష పూల అలంకరణలో ఊరేగుతున్న వినాయకుడు

తూపిలిపాళెం(వాకాడు), న్యూస్‌టుడే : వాకాడు మండలంలోని తూపిలిపాళెం సముద్ర తీరంలో వినాయక నిమజ్జనోత్సవాలు రెండో రోజు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ నిమజ్జనోత్సవాల్లో భక్తజనం పోటెక్కింది. వినాయక ప్రతిమలను పొరుగు జిల్లా చిత్తూరు, సరిహద్దు రాష్ట్రం తమిళనాడు,మన జిల్లాలోని దాదాపుగా 20 మండలాల నుంచి వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. బాణాసంచా, తప్పెట్లు, మేళతాళాలతో ఊరేగించి తీరం వద్దకు నిమజ్జనానికి వాహనాల్లో తీసుకొని వెళ్లారు. దాంతో వాడవాడలా వినాయక ప్రతిమలు ఊరేగింపు సందడిగా కన్పించింది. ఎక్కడ చూసినా గణేష్ మహరాజ్‌కీ జై అంటూ నినాదాలు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొంటూ ఆనందంగా వినాయక ప్రతిమల ఊరేగింపులు సాగాయి. వాకాడులోని చాకలివీధి వద్ద యువకులు ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమను శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత వీధుల్లో ఊరేగించారు. బాణాసంచా, మేళతాళాలు, కీలు గుర్రాలు నృత్యాలు, తెనాలి బ్యాండ్ పాటలకచేరితో రంగరంగ వైభవంగా సాగింది.

అటు కోలాహలం.. ఇటు అప్రమత్తత

తూపిలిపాళెం సముద్ర తీరంలో వినాయక ప్రతిమల నిమజ్జన కోలాహలం నెలకొంది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని పోలీసులు ప్రకటించినా ఆ దిశగా అక్కడ జరగడం లేదు. రాత్రి సమయాల్లో కూడా నిమజ్జనానికి బారులు తీరి వాహనాలు వస్తూనే ఉన్నాయి. తీరంలో వంతెన వద్ద, మొదటి రేవు వద్ద నిమజ్జనాల కార్యక్రమం సాగుతోంది. నిమజ్జన కార్యక్రమాలను దుగరాజపట్నం మెరైన్ పోలీసులు పడవల్లో తిరుగుతూ గస్తీ చేపట్టారు. తీరంలో వినాయక ప్రతిమలతో జనసందోహం కనిపించింది.

ట్రాఫిక్ చిక్కులు

తూపిలిపాళెం సముద్ర తీరం వద్దకు వచ్చే వాహనాలతో తరచూ ట్రాఫిక్ చిక్కులు ఏర్పడుతున్నాయి. ఓ వైపు పోలీసులు ఉన్నా ట్రాఫిక్ నియంత్రణ కావడం లేదు. నిమజ్జన కోలాహలానికి జనసందోహం తండోపతండాలుగా వస్తున్నా వారిని నియంత్రించేందుకు తగినంత మంది పోలీసులు లేకపోవడంతో భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. మరో వైపు వాహనాల్లో వచ్చే కొందరు మద్యం మత్తులో వస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలను సైతం ఢీకొడుతూ వెళుతున్నారు.

ఎస్సై దూకుడు.. స్థానికుల ఆగ్రహం

గంగపట్నం, ఆదెమ్మసత్రం (ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: మండల ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మద్యం అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. దీంతో మద్యం దుకాణదారులు, మందుబాబులు, అక్రమంగా ఇసుక తరలించే వారు హడలిపోతున్నారు. ఆదెమ్మసత్రం, గంగపట్నంలో మద్యం దుకాణాల ఎదుట మందుబాబులు గుంపులుగా చేరి మహిళలకు బాలికలకు ఇబ్బంది కలిగిస్తున్నారన్న ఫిర్యాదులు పోలీసులకు అందాయి. దీంతో ఎస్సై బలరామిరెడ్డి ఆదివారం సాయంత్రం సిబ్బందితో వెళ్లి ఆదెమ్మసత్రం దుకాణం వద్ద ఉన్న మందుబాబులు, క్యాషియర్‌కు లాఠీతో బుద్ధిచెప్పారు. ఆ వెంటనే గంగపట్నంలో మద్యం దుకాణం వద్ద మందుబాబులు, దుకాణంలో పనిచేస్తున్న ముగ్గురిని లాఠీలతో కొట్టి పంపించారు. ఈసమయంలో అటువైపు వెళుతున్న రైతులను కొట్టారు. దీంతో ఆగ్రహించిన స్థానిక యువకులు, మద్యం దుకాణదారులు రోడ్డుపై బైఠాయించారు. ఆ మార్గంలో వాహనాలు గంటసేపు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకున్నారు. మద్యం తాగే వారికి మద్దతుగా రోడ్డుపై బైఠాయిస్తారా అంటూ ఎస్సై ప్రశ్నించగా ఎటువంటి సంబంధం లేని రైతులపై ఎలా దాడి చేస్తారని స్థానికులు ఎస్సైని నిలదీశారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఎవరిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారం ఉందని అమాయకులపై లాఠీ ఎలా ఝుళిపిస్తారని యువకులు నిలదీశారు. పెద్దలు నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఎస్సై తీసుకుంటున్న చర్యలతో ఇందుకూరుపేట, కొత్తూరు, మైపాడులో మద్యం దుకాణందారులు, మందుబాబులే కాకుండా ద్విచక్ర వాహనచోదకులు సైతం బెంబేలెత్తుతున్నారు.



గంగపట్నంలో ఎస్సైతో ఆందోళనకారుల వాగ్వాదం

TENTH
Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

ప్రతిభ

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero $x = -3$

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial writh three terms that has no real zeros.

A: The Quadratic polynomial writh three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS
Quantitative Aptitude

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

The area of the rectangle...

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle = $\frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle = $\frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number = $\frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 = $\frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square = $\frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle = $\frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత

- సీహెచ్. కృష్ణప్రసాద్

విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)

ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మొహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?

ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)

ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?

ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?

ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)

ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)

ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?

ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)

ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహదూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?

ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)

ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)

ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?

ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?

ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?

1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌ఓపీ)'గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌ఓపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?

ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్న ప్రతీకి అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?

1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.


1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.

ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకు ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

గణేష్ మహరాజ్‌కీ జై

నెల్లూరు: కోనేటి మిట్ట స్టోరువీధిలో నెమలి వాహనంపై స్వామివారు



కోట నుంచి నిమజ్జనానికి బయలు దేరిన యువకులు



విజమూరు : ప్రధాన రహదారిలో ఊరేగింపు



వినాయక చవితి సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. వాడ వాడలా యువకులు ఉత్సాహంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల పూజలు చేస్తున్నారు. మరికొన్ని చోట్ల నిమజ్జనోత్సవానికి తరలిస్తున్నారు. మూడో రోజైన ఆదివారం జిల్లాలోని కావలి మండంలోని తుమ్మలపెంట, కొత్తసత్రం, బోగోలు మండలంలోని తాటిచెట్లపాలెం, ఇందుకూరుపేటలోని మైపాడు, వాకాడు మండలంలోని తూపిలిపాలెం తదితర ప్రాంతాల్లోని సముద్ర తీరంలో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం కోలాహలంగా సాగింది. యువకులు గణేష్ మహరాజ్‌కీ జై అంటూ వాహనాల్లో విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని వారు మైపాడు తీరానికి వెళ్లారు. గ్రామాల నుంచి కూడా విగ్రహాలు నిమజ్జనానికి వెళ్లాయి. విగ్రహాలను నిమజ్జనం చేసి సముద్రంలో స్నానాలు ఆచరించారు.

–న్యూస్‌టుడే బృందం





నెల్లూరు : శబరి క్షేత్రం.. పోస్టల్ కాలనీలో వినాయకులకు పూజలు



వెంకటగిరి: జన సందోహం మధ్య ఊరేగుతున్న వినాయకుడు



నాయుడుపేట మంగపతినాయుడునగర్‌లో నిమజ్జనోత్సవానికి తరలివస్తున్న భక్తులు



సంగం: యువకుల చిందులు



నెల్లూరు : వేదాయపాలెం వేదగణపతి ఆలయంలో పూజలు



కావలిగ్రామీణం: సముద్రంలో నిమజ్జనానికి తరలి వచ్చిన గణనాథుని విగ్రహాలు



పొదలకూరు: రామనగర్ గేటు సెంటరులో విద్యుత్తు దీప అలంకరణ





ఇందుకూరుపేట : మైపాడుబీచ్‌లో వినాయక నిమజ్జనం.. బిట్రగుంట : తాటిచెట్లపాలెంలో సముద్రం వద్ద పోటెత్తిన భక్తులు

నెలకు రూ.3లక్షల ఆదాయమే ధ్యేయం

బృందావనం నెల్లూరు (రవాణా), న్యూస్‌టుడే: పార్శిల్ సర్వీసుల ద్వారా నెల్లూరు జోన్ (నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలు) పరిధిలో నెలకు రూ. 3లక్షల ఆదాయమే ధ్యేయంగా లక్ష్యాన్ని నిర్ణయించుకున్నామని జోనల్ ఈడీ జి. మహేశ్వరా తెలిపారు. ఇప్పటి వరకు ఆర్టీసీలో పార్శిల్ సర్వీసులను నిర్వహిస్తున్న ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీసుల ఒప్పంద గడువు ఈ నెల 26వ తేదీతో ముగియడంతో పూర్తి స్థాయిలో ఆర్టీసీ పార్శిల్, కొరియర్ సర్వీసుల కార్యాలయాన్ని ఆదివారం మధ్యాహ్నం ఈడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ పార్శిల్ సర్వీసు ప్రారంభించి రెండేళ్లు గడిచిందని ఈ రెండు సంవత్సరాలలో ప్రయాణికులు, ప్రజలు పార్శిల్ వ్యవస్థను బాగా ఆదరించారన్నారు. జోన్ పరిధిలో ఆర్టీసీకి నెలకు లక్ష రూపాయల వరకు ఆదాయం సమకూరుతోందన్నారు. అయితే ఇప్పటి వరకూ ఏఎన్ఎల్ అనే సంస్థతో ఆర్టీసీకున్న ఒప్పందం కారణంగా పూర్తి స్థాయిలో పార్శిల్ రవాణాను చేయలేక పోయామన్నారు. ఏఎన్ఎల్ ఒప్పంద గడువు శనివారంతో ముగిసిందన్నారు. దీంతో పూర్తి స్థాయిలో కార్గోపై దృష్టి సారిస్తామని ఈడీ వివరించారు. నెలకు జోనల్ పరిధిలో రూ.3లక్షల ఆర్జనే లక్ష్యాన్ని నిర్దేశించిన్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ పార్శిల్, కొరియర్ సర్వీసును అదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం రవివర్మ, సీటీఎం సత్యనారాయణ, 1,2 డిపోల డీఎంలు పి. శీనయ్య, జి. మురళీకృష్ణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈడీ మహేశ్వరా, పక్కన ఆర్ఎం, సిటీఎంలు